

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




### మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్

| | | |
|---|---|---|
| నోటిఫికేషన్ | : | అక్టోబరు 16 |
| నామినేషన్ల గడువు | : | అక్టోబరు 18 |
| నామినేషన్ల పరిశీలన | : | అక్టోబరు 19 |
| నామినేషన్ల ఉపసంహరణ | : | అక్టోబరు 21 |
| పోలింగ్ | : | అక్టోబరు 28 |
| ఓట్ల లెక్కింపు | : | అక్టోబరు 30 |

### ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్

| | | |
|---|---|---|
| నోటిఫికేషన్ | : | అక్టోబరు 19 |
| నామినేషన్ల గడువు | : | అక్టోబరు 23 |
| ఉపసంహరణ గడువు | : | అక్టోబరు 27 |
| పోలింగ్ | : | నవంబరు 3 |
| ఓట్ల లెక్కింపు | : | నవంబరు 5 |

## మోగిన స్థానిక ఎన్నికల

# నగారా



- మూడు దశల్లో ఎన్నికలకు షెడ్యూల్
- అమలులోకి వచ్చిన కోడ్
- 100 లోకల్ బాడీలకు అక్టోబరు 28న పోలింగ్
- జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు నవంబరు 3న పోలింగ్
- 13,313 పంచాయతీలకు నవంబరు 26,29, డిసెంబరు 2 పోలింగ్

### గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్

| | మొదటి విడత | రెండో విడత | మూడో విడత |
|---|---|---|---|
| నోటిఫికేషన్ | నవంబరు 13 | నవంబరు 18 | నవంబరు 19 |
| నాటినేషన్‌గడువు | నవంబరు 17 | నవంబరు 20 | నవంబరు 23 |
| నామినేషన్ల విత్ డ్రా | నవంబరు 21 | నవంబరు 24 | నవంబరు 27 |
| పోలింగ్, లెక్కింపు | ననవంబరు 26 | నవంబరు 29 | డిసెంబరు 2 |

*అమరావతి(చైతన్యరథం): ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా బుధవారం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుంచే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినట్లు ప్రకటించారు. 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 10 నగర పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇందుకు అక్టోబరు 16న నోటిఫికేషన్ విడుదల కానుంది. అక్టోబరు 28న పోలింగ్ జరగనుంది. 30న ఫలితాలు వెలువడనున్నాయి. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు సంబంధించి అక్టోబరు 19న నోటిఫికేషన్ విడుదల కానుంది. నవంబరు 3న పోలింగ్, 5న కౌంటింగ్ జరగనుంది. మొత్తం 661 జెడ్పీటీసీ స్థానాలకు, 9,983 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇక చివరి దశగా మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 13,313 పంచాయతీలకు ఎన్నికలు జరుగుతాయి. నవంబరు 13న నోటిఫికేషన్‌తో మొదలై డిసెం బరు 2తో ఎన్నికలు ముగుస్తాయి. కాగా మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి 72 వేల పోలింగ్ సిబ్బంది పాల్గొంటారు. అభ్యర్థుల వ్యయ పరిమితిని ఎన్నికల కమిషనర్ ప్రకటించారు.*

## దుర్గమ్మ సన్నిధిలో రాష్ట్రపతి

### అమ్మవారిని దర్శించుకున్న ద్రౌపదీ ముర్ము

విజయవాడ(చైతన్యరథం): రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. అంతరా లయంలో పూజల అనంతరం అర్చకులు రాష్ట్రపతికి వేదాశీర్వ చనం ఇచ్చారు. ఆలయ అధికారులు పట్టు వస్త్రాలు, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. ఇంద్రకీలాద్రికి చేరుకున్న రాష్ట్రపతికి హోంమంత్రి అనిత, ఎంపీ కేశినేని చిన్ని, చైర్మన్ రాధాకృష్ణ. ఈవో శీనానాయక్ స్వాగతం పలికారు. అంతకు ముందు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి రాష్ట్రపతి ముర్ము చేరుకున్నారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్రమంత్రులు కమలేశ్ పాశ్వాన్, పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రులు లోకేష్, అనిత, కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, బీజేపీ రాష్ట్ర



అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో విజయవాడకు చేరుకున్నారు. సాయంత్రం విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం లో మహా చండీదేవి అలంకారంలో ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించు కున్నారు. రాత్రికి విజయవాడలోనే బస చేసి గురు వారం పున్నమి ఘాట్‌లో జరిగే సరస్ మేళాలో పాల్గొంటారు.



## సీట్ల సర్దుబాటుపై ఏకాభిప్రాయం

- సీఎం చంద్రబాబుతో కీలక సమావేశం
- రెండురోజుల్లో కూటమి అభ్యర్థులను ప్రకటిస్తామని జనసేన నాయకుల ప్రకటన

అమరావతి(చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల సర్దు బాటుకు సంబంధించి కూటమి నేతలు మరోసారి సమావేశమ య్యారు. ఉండవల్లిలో బుధవారం టీడీపీ అధినేత, సీఎం చంద్రబా బు నివాసంలో జరిగిన సమావేశంలో ఏపీ టీడీపీ చీఫ్ పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు, జనసేన నేతలు నాదెండ్ల మనోహర్, లింగమనేని రమేష్, హరిప్రసాద్ పాల్గొన్నా రు. జనసేన నాయకులు పొత్తులో భాగంగా కొన్ని ప్రతిపా దనలు తెచ్చారు. చివరగా వారు ఒక ఏకాభిప్రాయానికి వచ్చారు. అనంతరం బీజేపీ రాష్ట్ర చీఫ్ మాధవ్, మంత్రి సత్యకుమార్ కూడా చంద్రబాబుతో సమావేశమయ్యారు. సీట్ల సర్దుబాటుపై వారితో చర్చలు కొనసాగాయి. కాగా సమావేశం ముగిసిన అనంతరం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో కూటమిగానే పోటీ చేస్తామని తెలిపారు. ఇరు పార్టీల మనోభావాలు దెబ్బతినకుండా చూసుకుంటామని చెప్పారు. మా చర్చల్లో ఏకాభిప్రాయం కుదిరింది..స్థానిక పరిస్థితుల మేరకు ఎవరు ఎక్కడ పోటీ చేయాలో నిర్ణయించుకుంటామని తెలిపారు. ఎన్ని సీట్లలో పోటీ చేయాలో లెక్కలేమీ వేసుకోలేదు..పోటీ చేసే స్థానాలపై రెండురోజుల్లో ప్రకటన చేస్తామని వివరించారు. మరో భేటీలో సీట్లు ఖాయం చేసుకుంటాం..కూటమి తరపున అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామని తెలిపారు.




## నేటి నుంచే జాతీయ సరస్ మేళా

### రాష్ట్రపతి చేతులమీదుగా ప్రారంభం

*విజయవాడ పున్నమి ఘాట్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ నున్న జాతీయ సరస్ మేళాను గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించనున్నారు. ఈ మేళాలో ఏర్పాటు చేసే స్టాల్స్ ద్వారా అన్ని రాష్ట్రాల నుంచి స్థానిక ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయాలు జరుగుతాయి.*



చైతన్యరథం

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఘనస్వాగతం

గన్నవరం(చైతన్యరథం): విజయవాడ అంతర్జాతీయ విమానా శ్రయానికి బుధవారం సాయంత్రం 6:10 గంటలకు ప్రత్యేక విమానంలో చేరుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ఇతర ప్రముఖులు ఘన స్వాగతం పలి కారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు రాష్ట్రపతి వచ్చారు. గవర్నర్‌తో పాటు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర మంత్రి కమలేష్ పాశ్వాన్, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, హోంమంత్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్, రాష్ట్ర డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజి, జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు రాష్ట్రపతికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రపతి భద్రత బలగాల నడుమ ప్రత్యేక వాహనంలో రోడ్డు మార్గాన విజయవాడకు బయలుదేరి వెళ్లారు.

















## నాగార్జున కన్‌స్ట్రక్షన్ ఏవీఎస్ రాజు మృతికి సీఎం చంద్రబాబు సంతాపం

అమరావతి(చైతన్యరథం): నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ వ్యవ స్థాపకులు/చైర్మన్, పద్మశ్రీ డాక్టర్ అల్లూరి వెంకట సత్యనా రాయణరాజు మృతికి సీఎం చంద్రబాబు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్‌జిల్లా అంతర్వేది పాలెంలో జన్మించి ఎన్‌సీసీ సంస్థను స్థాపించి విజయవంతంగా నడిపించారు. నిబద్ధత, నిజాయతీ గల దార్శనిక పారిశ్రామిక వేత్తగా దేశ నిర్మాణానికి, అభివృద్ధికి ఆయన అందించిన భాగస్వామ్యం చిరస్మరణీయం. పారిశ్రామికవేత్తగానే కాకుండా ఎన్‌సీసీ ఫౌండేషన్‌తో విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధి వంటి వాటిల్లో పేదలకు ఆయన అండగా నిలిచారు. పర్యావరణం, గ్రామీణాభివృద్ధి వంటి సమాజ హిత కార్యక్రమాలు చేపట్టారు. ఎ.వి.ఎస్.రాజు గారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### మంత్రి నారా లోకేష్ సంతాపం

దాత, రచయిత, ఎన్‌సీసీ గ్రూప్ చైర్మన్ ఏవీఎస్ రాజు మృతికి మంత్రి నారా లోకేష్ ఒక ప్రకటనలో సంతాపం తెలిపా రు. దేశవ్యాప్తంగా నిర్మాణరంగంలో ఎన్‌సీసీ సంస్థకు గొప్ప పేరు ప్రఖ్యాతులు తీసుకురావడంలో రాజు గారి కృషి ఎనలేనిది. పద్య రచయితగా లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన ఎన్‌సీసీ గ్రూప్ చైర్మన్ వివిధ రంగాల ద్వారా అందించిన విశిష్ట సేవలను గుర్తించి భారత ప్రభుత్వం పద్మశ్రీతో గౌరవించింది. దశాబ్దాలు గా సంస్థ ద్వారా వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి కల్పించిన రాజు గారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## అక్రమాస్తుల కేసులో జగన్‌రెడ్డికి షాక్

**సీబీఐ కేసులతో పాటే ఈడీ కేసులు**

**ఇక రోజువారీగా విచారణకు నిర్ణయం**



హైదరాబాద్(చైతన్యరథం): జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సీబీఐ కేసులతో పాటు ఈడీ కేసులనూ రోజువారీగా విచారించాలని సీబీఐ కోర్టు నిర్ణయం తీసుకుంది. రోజువారీ విచారణకు హాజరుకావాలని ఈడీ న్యాయ వాదులకు సూచించింది. సీబీఐ కోర్టులో పదేళ్లుగా 9 ఈడీ ఛార్జిషీట్లు పెండింగ్‌లో ఉన్నాయి. డిశ్చార్జి పిటిషన్లు తేలక పోవడంతో ఈడీ కేసుల విచారణ ముందుకు సాగడం లేదు. ఈడీ కేసులను రోజువారీగా విచారించాలని ఇప్పటికే హైకోర్టును అధికా రులు ఆశ్రయించారు. ఇప్పటివరకూ సీబీఐ కేసులనే న్యాయస్థానం విచారిస్తోంది. తమ కేసులనూ విచారించాలని హైకోర్టులో ఈడీ పిటిషన్ వేసింది. ఈ కేసును త్వరగా తేల్చేలా సీబీఐ న్యాయస్థా నాన్ని ఆదేశించాలని కోరింది. ఈ నేపథ్యంలో సీబీఐ కోర్టు తాజా నిర్ణయం తీసుకుంది. సోమవారం నుంచి ఈడీ కేసులను రోజు వారీగా సీబీఐ కోర్టు విచారించే అవకాశం ఉంది. జగన్ సహా 70 మంది నిందితులను వ్యక్తిగతంగా సీబీఐ కోర్టు విచారించనుంది.

# ఎన్నికలు జరిగే 100 నగర పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు

| జిల్లా పేరు | క్రమ సంఖ్య | మునిసిపాలిటీ/ నగర పంచాయతీ పేరు | వార్డుల సంఖ్య |
|---|---|---|---|
| శ్రీకాకుళం | 1 | ఇచ్ఛాపురం | 28 |
| | 2 | పలాస-కాశీబుగ్గ | 36 |
| విజయనగరం | 3 | బొబ్బిలి | 36 |
| | 4 | నెల్లిమర్ల | 23 |
| పార్వతీపురం మన్యం | 5 | పార్వతీపురం | 36 |
| | 6 | సాలూరు | 32 |
| | 7 | పాలకొండ | 28 |
| అనకాపల్లి | 8 | యలమంచిలి | 32 |
| | 9 | నర్సీపట్నం | 40 |
| తూర్పు గోదావరి | 10 | కొవ్వూరు | 28 |
| | 11 | నిడదవోలు | 32 |
| | 12 | మండపేట | 36 |
| కాకినాడ | 13 | పెద్దాపురం | 32 |
| | 14 | తుని | 36 |
| | 15 | సామర్లకోట | 36 |
| | 16 | పిఠాపురం | 36 |
| | 17 | ఏలేశ్వరం | 28 |
| | 18 | గొల్లప్రోలు | 23 |
| డా.బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ | 19 | అమలాపురం | 36 |
| | 20 | రామచంద్రాపురం | 32 |
| | 21 | ముమ్మిడివరం | 23 |
| పశ్చిమ గోదావరి | 22 | నర్సాపూర్ | 36 |
| | 23 | ఆకివీడు | 28 |
| ఏలూరు | 24 | నూజివీడు | 36 |
| | 25 | జంగారెడ్డిగూడెం | 32 |
| కృష్ణా | 26 | పెడన | 28 |
| | 27 | ఉయ్యూరు | 32 |
| యన్.టి.ఆర్ | 28 | నందిగామ | 32 |
| | 29 | జగ్గయ్యపేట | 36 |
| | 30 | కొండపల్లి | 40 |
| | 31 | తిరువూరు | 28 |
| గుంటూరు | 32 | తెనాలి | 52 |
| పల్నాడు | 33 | మాచర్ల | 36 |
| | 34 | పిడుగురాళ్ళ | 40 |
| | 35 | సత్తెనపల్లి | 36 |
| | 36 | చిలకలూరిపేట | 48 |
| | 37 | వినుకొండ | 36 |
| | 38 | గురజాల | 23 |
| | 39 | దాచేపల్లి | 28 |
| బాపట్ల | 40 | రేపల్లె | 36 |
| | 41 | చీరాల | 44 |
| ప్రకాశం | 42 | చీమకుర్తి | 28 |
| | 43 | అద్దంకి | 32 |
| | 44 | దర్శి | 28 |

| జిల్లా పేరు | క్రమ సంఖ్య | మునిసిపాలిటీ/ నగర పంచాయతీ పేరు | వార్డుల సంఖ్య |
|---|---|---|---|
| మార్కాపురం | 45 | మార్కాపురం | 40 |
| | 46 | కనిగిరి | 32 |
| | 47 | గిద్దలూరు | 28 |
| యస్.పి.యస్.ఆర్. నెల్లూరు | 48 | ఆత్మకూరు (ఎన్) | 28 |
| | 49 | బుచ్చిరెడ్డిపాలెం | 28 |
| తిరుపతి | 50 | వెంకటగిరి | 36 |
| | 51 | సూళ్లూరుపేట | 32 |
| | 52 | నాయుడుపేట | 32 |
| | 53 | పుత్తూరు | 36 |
| చిత్తూర్ | 54 | పలమనేరు | 36 |
| | 55 | నగరి | 40 |
| | 56 | కుప్పం | 32 |
| అన్నమయ్య | 57 | మదనపల్లె | 48 |
| | 58 | పుంగనూరు | 36 |
| | 59 | రాయచోటి | 44 |
| వై.యస్.ఆర్. కడప | 60 | రాజాంపేట | 32 |
| | 61 | ప్రొద్దుటూరు | 52 |
| | 62 | పులివెందుల | 40 |
| | 63 | బద్వేలు | 40 |
| | 64 | మైదుకూరు | 32 |
| | 65 | జమ్మలమడుగు | 32 |
| | 66 | యర్రగుంట్ల | 28 |
| | 67 | కమలాపురం | 23 |
| అనంతపురం | 68 | రాయదుర్గం | 40 |
| | 69 | కళ్యాణదుర్గం | 32 |
| | 70 | తాడిపత్రి | 48 |
| | 71 | గుంతకల్ | 48 |
| | 72 | గుత్తి | 32 |
| శ్రీ సత్య సాయి | 73 | ధర్మవరం | 48 |
| | 74 | హిందూపురం | 52 |
| | 75 | కదిరి | 44 |
| | 76 | పుట్టపర్తి | 28 |
| | 77 | పెనుకొండ | 23 |
| | 78 | మడకశిర | 23 |
| కర్నూలు | 79 | ఆదోని | 52 |
| | 80 | ఎమ్మిగనూరు | 44 |
| | 81 | గూడూర్ (కె) | 23 |
| నంద్యాల | 82 | నంద్యాల | 52 |
| | 83 | ఆళ్లగడ్డ | 32 |
| | 84 | ధోన్ | 36 |
| | 85 | ఆత్మాకూరు | 32 |
| | 86 | నందికొట్కూరు | 32 |
| | 87 | బేతంచర్ల | 28 |

**కార్పొరేషన్లు:** విజయనగరం, ఏలూరు , మచిలీపట్నం , గుంటూరు , ఒంగోలు , నెల్లూరు , తిరుపతి , చిత్తూరు , కడప , కర్నూలు , అనంతపురం , విశాఖపట్నం , విజయవాడ

## వైసీపీ నుంచి టీడీపీ వైపునకు..

# నిమ్మాడలో 35 కుటుంబాల చేరిక

**చంద్రబాబు సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరిక - పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి కింజరాపు**



కోటబొమ్మాళి (చైతన్య రథం): రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 35 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. కోటబొమ్మాళి మండలం మహాసభపేట పంచాయతీ పరిధిలోని బోరుమజ్జిపాలెం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలు నిమ్మాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తూ సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సమాన ప్రాధాన్యతనిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. బోరుమజ్జిపాలెం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని, త్వరలోనే గ్రామానికి వచ్చి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం కల్పిస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివర ప్రసాద్, వెలమల కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అంటేనే టీడీపీ.. టీడీపీ అంటేనే డీఎస్సీ

### రాజ్యసభ సభ్యుడు సాన సతీష్ వ్యాఖ్య



అమరావతి (చైతన్య రథం): డీఎస్సీ-2026 ప్రాథమిక నోటిఫికేషన్ విడుదలను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ స్వాగతించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, డీఎస్సీ ద్వారా ఆ దిశగా అడుగులు వేస్తున్నామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2,721 పోస్టులతో డీఎస్సీ-2026 ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేయడం నిరుద్యోగ యువతకు కొత్త ఆశలు కల్పిస్తోందని సానా సతీష్ పేర్కొన్నారు. ఎన్నికల ముందు యువతకు ఇచ్చిన మాటను విద్యా మంత్రి నారా లోకేష్ నిలబెట్టుకుంటున్నారని ప్రశంసించారు. గతంలో టీడీపీ హయాంలో డీఎస్సీ ద్వారా వేలాది నిరుద్యోగులకు ఉపాధి లభించిందని గుర్తుచేసిన సానా సతీష్, ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి టీడీపీ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందనడానికి డీఎస్సీ-2026 మరో నిదర్శనమన్నారు. మాటలు చెప్పడమే కాదు, ఇచ్చిన మాటను చేతల్లో చూపించడమే టీడీపీ విధానమని ఆయన స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతకు భరోసా కల్పిస్తూ, ఉపాధ్యాయ అభ్యర్థులకు ఆశలు చిగురింపజేస్తూ లోకేష్ ముందడుగు వేస్తున్నారని సానా సతీష్ అభినందించారు.

## డిసెంబర్ 1 నుంచి 24 వరకు

# సూర్యలంకలో భారత వైమానిక దళం శిక్షణ

**ఆ సమయంలో సూర్యలంక బీచ్ ప్రవేశాలకు నిషేధం**





అమరావతి (చైతన్య రథం): బాపట్ల జిల్లా సూర్యలంక వైమానిక దళ కేంద్రంలో భారత వైమానిక దళానికి చెందిన ఎస్ఏజీడబ్ల్యూ యూనిట్ల నిర్వహణ శిక్షణా కార్యక్రమాన్ని డిసెంబర్ 1నుంచి 24 వరకు నిర్వహించనున్నారు. ఈ మేరకు సీవార్డ్ ఆర్టిలరీ ప్రాక్టీస్ చట్టం, 1949లోని సెక్షన్ 3ఏ కింద రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. డిసెంబర్ నెలలో రెండు దశల్లో జరిగే శిక్షణా కార్యక్రమంలో మొదటి దశ డిసెంబర్ 1 నుంచి 11వరకు, రెండో దశ డిసెంబర్ 12 నుంచి 24వరకు నిర్వహించనున్నారు.

రెండు దశల్లోనూ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు కార్యకలాపాలు కొనసాగుతాయి. శిక్షణా కార్యక్రమం నేపథ్యంలో సూర్యలంక వైమానిక దళ కేంద్రానికి ఆనుకుని ఉన్న బాపట్ల మండల పరిధిలోని సముద్రతీర ప్రాంతాన్ని నిర్దేశిత సమయాల్లో ప్రమాదకర ప్రాంతంగా ప్రకటించారు. బాపట్ల మండల పరిధిలోని ఫైరింగ్ పాయింట్ల నుంచి 110 డిగ్రీల రేడియల్ పరిధిలో సముద్రంలోకి 100 కిలోమీటర్ల దూరం వరకు, అలాగే 200 డిగ్రీల రేడియల్ పరిధిలో భూమట్టం నుంచి అపరిమిత ఎత్తువరకు ఉన్న ప్రాంతాలను సురక్షితం కాని ప్రాంతాలుగా గుర్తించారు.

శిక్షణా కాలంలో నిర్దేశిత ప్రాంతంలోకి ప్రజలు వెళ్లకుండా అవసరమైన హెచ్చరికలు జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఫైరింగ్ కార్యకలాపాలు జరిగే సమయంలో ప్రజలు భద్రతా సూచనలను తప్పనిసరిగా పాటించాలని, సంబంధిత అధికారుల ఆదేశాలకు సహకరించాలని ప్రభుత్వం సూచించింది.

## సీఎంఆర్ఎఫ్‌తో పేదల ఆరోగ్యానికి భద్రత

**- రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత**

**- 70 మందికి రూ.31.43 లక్షల చెక్కుల పంపిణీ**

**- 28 నెలల్లో 1,461 మందికి రూ.15.75 కోట్ల సాయం**



పెనుకొండ/శ్రీ సత్య సాయి (చైతన్య రథం): పేద, మధ్యతరగతి కుటుంబాల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా కల్పించడమే ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రధాన ఉద్దేశమని బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం 70మంది లబ్ధిదారులకు రూ.31,43,227 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, పెనుకొండ నియోజకవర్గ పరిధిలో గడిచిన 28 నెలల్లో 1,461 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మొత్తం రూ.15 కోట్ల 75 లక్షల ఆర్థిక సహాయం అందించినట్లు వెల్లడించారు. అర్హత కలిగిన పేదలకు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమానికి, ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యంగా పేద మధ్యతరగతి కుటుంబాల ఆరోగ్య భద్రతకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం ఎంతో మేలు చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్వరలో నూతన పెన్షన్లు అందజేయడంతోపాటు పేదలకు గృహ వసతి కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. పేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవడంతోపాటు, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి సవిత పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సరస్ మేళాలో వైద్య శిబిరాలు, ఐసీయూ యూనిట్ పరిశీలన

విజయవాడ (చైతన్య రథం): జాతీయ సరస్ మేళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలు, ఐసీయూ యూనిట్‌ను డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ వెంకటరమణ, ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.శ్రావణబాబు, డీసీహెచ్ఎస్ డాక్టర్ మాధవీ దేవి సందర్శించి పరిశీలించారు. మేళాకు విచ్చేసే ప్రజలు, సందర్శకులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చేసిన ఏర్పాట్లను సమీక్షించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సహాయం అందించేలా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన మందులు, వైద్య పరికరాలను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు.



# సీ వీడ్ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్

**- మహిళల స్వయం ఉపాధికి భరోసానిచ్చిన మంత్రి కొల్లు**

మచిలీపట్నం (చైతన్య రథం): మహిళలకు స్వయం ఉపాధి కల్పించి, వారు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మచిలీపట్నంలో డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీ వీడ్ తయారీ శిక్షణా కేంద్రాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లో అవకాశాలు అందిపుచ్చుకునేలా అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సెర్ప్, మత్స్యశాఖ ఆధ్వర్యంలో సీ వీడ్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు.



గత ఏడాది బాపట్లలో సీ వీడ్ సాగుపై శిక్షణనిచ్చారని, ఇప్పుడు మచిలీపట్నంలోనూ కార్యక్రమాన్ని చేపట్టడం మంచి పరిణామమన్నారు. సీ వీడ్‌తో విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేస్తే అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. పచ్చి సీ వీడ్‌కు కిలో రూ.30, తేమ శాతం 10కంటే తక్కువగా ఉండే ఎండు సీ వీడ్‌కు రూ.160 వరకు ధర లభించే అవకాశం ఉందన్నారు. ఫార్ములేషన్ ద్వారా తయారు చేసే ఉత్పత్తులకు రూ.750 నుంచి రూ.2,500 వరకు మార్కెట్ ధర లభించవచ్చని వివరించారు.

ప్రపంచ మార్కెట్లో సీ వీడ్‌కు మంచి డిమాండ్ ఉందని, ఒకే ముడి పదార్థంతో అనేక ఉప ఉత్పత్తులు తయారు చేయవచ్చని మంత్రి తెలిపారు. ప్రతి రంగంలోనూ విలువ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటైతే ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయన్నారు. మహిళలు తొలుత చిన్న యూనిట్లను ఏర్పాటు చేసుకుని, బ్యాంకు రుణాల సహకారంతో వాటిని విస్తరించుకోవాలని సూచించారు. అవసరమైన భూమి కేటాయింపునకు ప్రభుత్వంతో మాట్లాడి సహకరిస్తానని హామీ ఇచ్చారు.

మచిలీపట్నంలో రాష్ట్రంలోనే తొలి సీ వీడ్ తయారీ కేంద్రం ఏర్పాటు చేసేలా సీఎం చంద్రబాబుతో చర్చిస్తానని కొల్లు రవీంద్ర తెలిపారు. డ్వాక్రా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించేందుకు ప్రభుత్వం సహకరిస్తోందన్నారు. ఉత్పత్తుల తయారీ, ప్యాకింగ్, మార్కెటింగ్‌పై డీఆర్డీఏ ద్వారా శిక్షణ, మార్గదర్శకత్వం అందిస్తున్నామని చెప్పారు. అవసరమైతే ఇతర ప్రాంతాల్లోని యూనిట్లను సందర్శించేందుకు మహిళలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

మచిలీపట్నం ప్రాంతంలో చేపల వేట అధికంగా జరుగుతున్న నేపథ్యంలో ఎండు చేపలు, ఉప్పు చేపల ఉత్పత్తులకూ అంతర్జాతీయ మార్కెట్లో మంచి అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. నాణ్యమైన ప్యాకింగ్, సరైన మార్కెటింగ్ ద్వారా మెరుగైన ధరలు పొందవచ్చన్నారు. సీ వీడ్ ఉత్పత్తుల తయారీలో పరిశోధన, మార్కెటింగ్‌తోపాటు అవసరమైన అన్ని విధాలా సహకారం అందించి మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తామని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

# జీవీఎంసీ ఎన్నికల్లో కూటమి జెండా ఎగరాలి

**కూటమి అభ్యర్థుల గెలుపునకు సమన్వయంతో పనిచేయాలి: మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి**

విశాఖపట్నం (చైతన్య రథం): జీవీఎంసీ ఎన్నికల్లో కూటమి గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలపై బుధవారం విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జీవీఎంసీ ఎన్నికల పరిశీలకుడు ఎంఏ షరీఫ్, జిల్లా ఎమ్మెల్యేలు, కూటమి నాయకులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికలకు సంబంధించిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. కూటమి రెండున్నరేళ్ల పాలనలో విశాఖ నగరానికి పెద్దఎత్తున కంపెనీలు, పరిశ్రమలను తీసుకొచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. వైసీపీ హయాంలో విశాఖలో అభివృద్ధి జరగలేదని, కూటమి ప్రభుత్వ పాలనలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో సానుకూలత ఉందని మంత్రి అన్నారు. నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేసి జీవీఎంసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని, నగరంలో కూటమి జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.



# ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

- **అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పాఠశాలల ఆధునీకరణ**
- **ఉపాధ్యాయులకు గౌరవం.. విద్యార్థులకు నాణ్యమైన విద్య**
- **జగన్ హయాంలో విద్యా ప్రమాణాలు 3వ స్థానం నుంచి 19వ స్థానానికి పతనం**
- **కూటమి పాలనలో ప్రభుత్వ పాఠశాలలపై పెరుగుతున్న ప్రజల విశ్వాసం**
- **ఏపీ ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్ జెడ్ శివప్రసాద్**



మంగళగిరి (చైతన్య రథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయకత్వంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని ఏపీ ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్ జెడ్ శివప్రసాద్ తెలిపారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరిస్తూ, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతోపాటు ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో దాతల సహకారంతో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ఈ సంస్కరణలతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తీర్ణత, మార్కుల సాధనలో రాణిస్తున్నారని వివరించారు.

ఉపాధ్యాయులపై అనవసర బోధనేతర పనుల భారాన్ని తగ్గించి, విద్యార్థుల బోధనకు ఎక్కువ సమయం కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని శివప్రసాద్ తెలిపారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ చొరవతో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులను అంతర్జాతీయ విద్యావిధానాల అధ్యయనం కోసం సింగపూర్‌కు పంపుతున్నామని చెప్పారు. అక్కడి ఆధునిక బోధనా విధానాలను పరిశీలించి రాష్ట్రంలో అమలు చేయడం ద్వారా ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలను పెంపొందిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులకు గౌరవం కల్పించడం, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో విశ్వాసాన్ని పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయులు తీవ్ర మానసిక వేధింపులకు గురయ్యారని శివప్రసాద్ విమర్శించారు. ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలాగా పెట్టడం, మరుగుదొడ్ల శుభ్రం చేయించి ఫొటోలు తీయించడం ద్వారా వారి గౌరవాన్ని దెబ్బతీశారని ఆరోపించారు. 2019 ఎన్నికలకు ముందు 2.30 లక్షల ఉద్యోగాలు, అందులో 23 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేశారని విమర్శించారు. ఎన్నికలకు రెండు నెలల ముందు 6,100 పోస్టులతో డీఎస్సీ ప్రకటన ఇచ్చి చేతులెత్తేశారని, జంబో, మినీ, మెగా డీఎస్సీల పేర్లతో ప్రచారానికే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. నీతి ఆయోగ్ నివేదికలో మూడోస్థానంలో ఉన్న రాష్ట్ర విద్యా ప్రమాణాలు జగన్ పాలనలో 19వ స్థానానికి దిగజారాయని ఆరోపించారు.

పాఠశాలల అభివృద్ధి అంటే కేవలం రంగులు వేయడం, ప్రచారం చేసుకోవడం కాదని, బెంచీలు, ఫ్యాన్లు వంటి కనీస సదుపాయాలు కల్పించడంలో గత ప్రభుత్వం విఫలమైందని శివప్రసాద్ విమర్శించారు. రద్దు చేసిన అప్రెంటిస్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టి ఉద్యోగుల జీతాల్లో కోతలు విధించారని ఆరోపించారు. హక్కుల కోసం బీఆర్‌టీఎస్ రోడ్డులో శాంతియుతంగా ఆందోళన చేసిన ఉపాధ్యాయులపై లాఠీచార్జి చేయించారని మండిపడ్డారు. రాత్రివేళల్లో నోట్‌బుక్‌ల తనిఖీలు, నాడు-నేడు పనుల పర్యవేక్షణ, యాప్‌లలో ఫొటోల అప్‌లోడ్ పేరుతో మెమోలు, సంజాయిషీ నోటీసులు జారీ చేస్తూ ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు.

కూటమి పాలనలో ఉపాధ్యాయులు, విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడంతో ప్రభుత్వ పాఠశాలలు కళకళలాడుతున్నాయని, వాటిలో విద్యార్థుల చేరికలు పెరుగుతున్నాయని శివప్రసాద్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర విద్యారంగం స్వర్ణాంధ్ర దిశగా ముందుకు సాగుతోందని ఆయన స్పష్టం చేశారు.

## నిరుద్యోగులకు అండగా కూటమి ప్రభుత్వం

# ఉద్యోగాల నోటిఫికేషన్ల జాతర

- ఉగాది సందర్భంగా 10 వేలకుపైగా ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించిన నారా లోకేష్
- దశలవారీగా నోటిఫికేషన్ల జారీ.. నిరుద్యోగుల కలలను నెరవేర్చడమే లక్ష్యం
- ఎమ్మెల్సీ వేంపాడ చిరంజీవి



మంగళగిరి (చైతన్య రథం): నిరుద్యోగులకు అండగా నిలుస్తూ, ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల ఆశలను నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్సీ వేంపాడ చిరంజీవి అన్నారు. నిరుద్యోగుల అనుకూల ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. ఏటా ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల కావాలని, ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో లక్షలాది నిరుద్యోగులు ఎదురుచూస్తుంటారని తెలిపారు. నిరుద్యోగులు ఎదురుచూస్తున్న వార్షిక ఉద్యోగాల నోటిఫికేషన్ల ఆశను నెరవేర్చే దిశగా ప్రస్తుత ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జాబ్ క్యాలెండర్ ప్రకటించడమే కాకుండా, దాన్ని ఆచరణలో అమలు చేయడం గొప్ప విషయమన్నారు. అందులో భాగంగా ఇప్పటికే మే 15న మొదటి దశలో 1,500 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు వివరించారు. సెప్టెంబర్ 15న గ్రూప్-1తో సహా 20 రకాల ఉద్యోగాలకు సంబంధించి మొత్తం 892 పోస్టులతో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్లు జారీ చేసిందని తెలిపారు. సెప్టెంబర్ 16న పోలీసు నియామకాలకు సంబంధించి కూడా నోటిఫికేషన్ విడుదలైందని చెప్పారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియను దశలవారీగా ముందుకు తీసుకెళ్తూ నిరుద్యోగుల్లో విశ్వాసాన్ని పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్‌లో భాగంగా మూడో, నాలుగో దశ నోటిఫికేషన్లు అక్టోబర్ 15న విడుదల కావాల్సి ఉండగా, స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నోటిఫికేషన్లు ఆలస్యమై నిరుద్యోగులు నిరాశకు గురికాకూడదనే ఉద్దేశంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకున్నారని చిరంజీవి తెలిపారు. రెండు రోజుల ముందుగానే ఈ దశల నోటిఫికేషన్లు విడుదల చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరిధిలో సుమారు 1,500 ఉద్యోగాలకు సంబంధించి సంక్షిప్త నోటిఫికేషన్ విడుదలైందని చిరంజీవి వివరించారు. వీటిలో గ్రూప్-2, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఆఫీసర్, డైట్ లెక్చరర్లు, సీనియర్ లెక్చరర్లు, ఎస్ఈఆర్‌టీ లెక్చరర్లు, సుమారు 500 అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టులు ఉన్నాయని తెలిపారు. వీటితోపాటు 686 గ్రూప్-2 ఉద్యోగాలు ఉన్నాయని చెప్పారు. ఈ పోస్టుల భర్తీకి సంబంధించి ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ల ప్రక్రియను వేగవంతం చేయడం నిరుద్యోగులకు ప్రయోజనకరమన్నారు.

అదేవిధంగా ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు శుభవార్తగా 2,700కుపైగా పోస్టులతో డీఎస్సీకి సంబంధించి కూడా సంక్షిప్త నోటిఫికేషన్ విడుదలైందని చిరంజీవి తెలిపారు. ప్రభుత్వ రంగంతోపాటు ప్రైవేటు రంగంలోనూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ప్రధాన లక్ష్యంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యోగాల నోటిఫికేషన్లను దశలవారీగా విడుదల చేస్తూ నిరుద్యోగుల ఆశలకు భరోసా కల్పిస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు లక్షలాది నిరుద్యోగుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ చిరంజీవి కోరారు. జాబ్ క్యాలెండర్‌లో ప్రకటించిన ఉద్యోగాలకు అనుగుణంగా తమకు ఆసక్తి ఉన్న పోస్టులను ఎంపిక చేసుకుని ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. త్వరలోనే ఉద్యోగాలు సాధించి తమ కుటుంబాల్లో ఆనందం నింపాలని ఆకాంక్షించారు. నిరుద్యోగుల ఆశలను అర్థం చేసుకుని, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఎమ్మెల్సీ వేంపాడ చిరంజీవి స్పష్టం చేశారు.

## ఇచ్చిన మాటకు నిలువెత్తు సాక్ష్యం

# కూటమి కొలువుల జాతర

**-టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ**



అమరావతి (చైతన్య రథం): సీబీఎన్ అంటే డీఎస్సీ.. డీఎస్సీ అంటేనే సీబీఎన్ అని, మాట ఇస్తే నిలబెట్టుకోవడమే కూటమి ప్రభుత్వ మార్క్ పాలన అని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకులు ఎస్వీఎస్ఎన్ వర్మ స్పష్టం చేశారు. నేడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ప్రక్షాళన జరుగుతూ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ఊపందుకున్నాయని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నిరుద్యోగులు నరకం చూశారని, నాడు ఒక్క జాబ్ క్యాలెండర్‌గానీ, డీఎస్సీగానీ ఇవ్వకుండా యువత భవితను నాశనం చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 150 రోజుల్లోనే మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలను అత్యంత పారదర్శకంగా, ప్రతిభ ఆధారంగా భర్తీ చేసి నిరుద్యోగుల ఇళ్లలో వెలుగులు నింపామని పేర్కొన్నారు.

గతంలో నిలిచిపోయిన కాంట్రాక్ట్ లెక్చరర్ల సేవలను పునరుద్ధరించడంతో పాటు, 90 మంది ఎస్టీ యువతకు కొత్తగా ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించామని, 700 కోయ భారతి టీచర్ పోస్టులను విజయవంతంగా భర్తీ చేశామని వర్మ వివరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్ల పారితోషికాన్ని పీరియడ్‌కు రూ.150 నుంచి ఏకంగా రూ.375కు పెంచుతూ, గరిష్టంగా నెలకు రూ.27,000 అందేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లకు ఎంతో మేలు చేకూరిందన్నారు. పోలీస్ కానిస్టేబుల్ ట్రైనీలకు గతంలో నెలకు ఇచ్చే స్టైపెండ్ రూ.4,500 నుంచి దాదాపు మూడు రెట్లుపెంచి రూ.12,000 వరకు అందిస్తూ, 5,757 మంది యువకులకు ప్రభుత్వం కొండంత భరోసా ఇచ్చిందని గుర్తుచేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ యువత సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

యువగళం పాదయాత్రలో నారా లోకేష్ నిరుద్యోగుల కష్టాలను స్వయంగా చూసి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, నేడు దానికి మించి 24 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారని వర్మ కొనియాడారు. గడచిన 26 నెలల్లోనే పారిశ్రామిక అనుకూల విధానాలతో గూగుల్, గ్రీన్‌కో వంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థల నుంచి సుమారు రూ.29 లక్షల కోట్ల విలువైన భారీ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చారని తెలిపారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోనసీమ.. ఇలా ప్రతి ప్రాంత భౌగోళిక పరిస్థితులను బట్టి పరిశ్రమలను ఏర్పాటు చేస్తూ సమగ్ర అభివృద్ధి సాధిస్తున్నారన్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం ద్వారా ఇప్పటికే 5,500 మందికి ఉపాధి అవకాశాలు దక్కాయని, సెమీకండక్టర్లు, ఐటీ రంగాల్లో వేలాది ఉద్యోగాలు రాబోతున్నాయని వెల్లడించారు. యువత ఉపాధి కోసం లోకేష్ విదేశీ పర్యటనలు చేస్తుంటే విమర్శించే ప్రతిపక్షాలకు కనీస జ్ఞానం లేదని దుయ్యబట్టారు. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను సమూలంగా మార్చి, ప్రైవేట్ స్కూళ్ల విద్యార్థులు సైతం ప్రభుత్వ పాఠశాలల్లో చేరే స్థాయికి నాణ్యతా ప్రమాణాలను పెంచామని తెలిపారు. 'నో అడ్మిషన్స్' బోర్డులు పెట్టే స్థాయికి సర్కారు బడులు అభివృద్ధి చెందాయని, పేద విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలు, బూట్లు, బ్యాగులు, పుస్తకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ 'తల్లికి వందనం' అందిస్తూ చంద్రబాబు విద్యార్థులకు బాసటగా నిలిచార న్నారు. రాష్ట్ర ప్రజలు కూటమి సుపరిపాలన మరో 15 ఏళ్ల నిరాటంకంగా కొనసాగాలని బలంగా కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో రాష్ట్ర యువతను అత్యుత్తమ ప్రతిభావంతులుగా, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడంలో కూటమి ప్రభుత్వం ముందంజలో ఉంటుందని వర్మ స్పష్టం చేశారు.

## విజయనగరం జిల్లాకు జల'వరం'

**తాగునీటి సమస్యకు డిప్యూటీ సీఎం పరిష్కారం**



మంగళగిరి (చైతన్య రథం): విజయనగరం జిల్లాలో తాగు, సాగు నీటి సమస్యలు తీర్చేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. జిల్లానుంచి అందిన వివిధ వినతులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం 454 చెరువుల పునరుద్ధరణ, మరమ్మతులకు రూ.22.14 కోట్లు మంజూరు చేస్తూ ఆమోదముద్ర వేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి వి బి జి రామ్ జి పథకం కింద జిల్లాకు కేటాయించిన మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రూ.205.69 కోట్లు అందుబాటులో ఉన్న నేపథ్యంలో వీటిని వినియోగించి జిల్లాలోని 454 చెరువులన్నింటికీ కొత్త జీవం పోయనున్నారు. చెరువుల్లో పూడిక తొలగింపు, పునరుద్ధరణ పనులతోపాటు నీటి సరఫరా కాలువల పునరుద్ధరణ, స్లూయిస్ గేట్లకు మరమ్మతులు చేపట్టనున్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టనున్న ఈ పనులు వెంటనే మొదలు కానున్నాయి. ఈ పనుల పూర్తితో విజయనగరం జిల్లాలోని వందలాది గ్రామాలకు దశాబ్దాలుగా వేధిస్తున్న తాగు, సాగు నీటి కష్టాలు తీరనున్నాయని అధికారులు పేర్కొన్నారు.

## ఏవీఎస్ రాజు మృతిపట్ల డిప్యూటీ సీఎం పవన్ నివాళి



మంగళగిరి (చైతన్య రథం): నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ (ఎన్.సి.సి.) వ్యవస్థాపకులు, పద్మశ్రీ డాక్టర్ అల్లూరి వెంకట సత్యనారాయణ రాజు మృతిపట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. నిర్మాణ రంగంలో విశేష సేవలు అందించడంతోపాటు, ఎన్‌సీసీ ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో పేదలకు అండగా నిలిచిన మహనీయుడని డిప్యూటీ సీఎం కొనియాడారు. డాక్టర్ ఏవీఎస్ రాజు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్న ఉప ముఖ్యమంత్రి, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**19 నుండి 23 వరకు నాగార్జునా వర్శిటీలో**

## ఏపీఎస్పీఎఫ్ స్పోర్ట్స్ మీట్

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఏపీఎస్పీఎఫ్) 35వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 19 నుండి 23 వరకు గుంటూరులోని నాగార్జునా విశ్వవిద్యాలయంలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు విజయవాడ ఏపీఎస్పీఎఫ్ కమాండెంట్ ముద్దాడ శంకరరావు తెలిపారు. 1991 నాటి చట్టం నం.25 ద్వారా సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్) తరహాలో ఏర్పాటైన ఏపీఎస్పీఎఫ్ రాష్ట్ర హోంశాఖ కింద పనిచేసే సాయుధ దళమని ఆయన వివరించారు. ఏపీ సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు, విమానాశ్రయాలు, తిరుమల తిరుపతి దేవస్థానం, సింహాచలం, అన్నవరం, విజయవాడ శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం, బ్యాంకు కరెన్సీ చెస్ట్‌లు, కాకినాడ-రాజమండ్రి ఓఎన్‌జిసి సంస్థలు, ఏపీ జెన్‌కో కేంద్రాలు, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు ఈ దళం రక్షణ కల్పిస్తోందని శంకరరావు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ విభాగాల్లో పనిచేస్తున్న క్రీడాకారులు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, 100 మీటర్ల పరుగు, 400 మీటర్ల పరుగు, 5 కి.మీ. పరుగు, హైజంప్, లాంగ్ జంప్, షాట్‌పుట్ వంటి పోటీల్లో పాల్గొననున్నారు. ఐదు రోజులపాటు జరిగే క్రీడా పోటీల ప్రారంభ, ముగింపు కార్యక్రమాలకు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తలతోపాటు పోలీస్ ఉన్నతాధికారులు, పలువురు ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు కమాండెంట్ శంకరరావు తెలిపారు.

# మహిళా సాధికారతకు 'నేషనల్ సరస్' అద్భుత వేదిక

- నేడు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రారంభం
- ఏర్పాట్లను పరిశీలించిన కేంద్ర మంత్రి పెమ్మసాని, మంత్రి కొండపల్లి శ్రీనివాస్



విజయవాడ (చైతన్య రథం), మహిళా సాధికారత, గ్రామీణ మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధికి 'నేషనల్ సరస్' అద్భుత వేదికగా నిలుస్తుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. విజయవాడలో బుధవారం ఆయన కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసానితో కలిసి నేడు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జరగనున్న నేషనల్ సరస్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ మహిళలు తమ నైపుణ్యాలను ప్రదర్శించి, స్వయంగా తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించుకునేందుకు సరస్ మంచి అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. తద్వారా వారు ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోగలరని పేర్కొన్నారు. ఉత్పత్తుల ధరల నిర్ణయం, మార్కెట్ డిమాండ్, ఆదాయాన్ని పెంచుకునే మార్గాలపై ఈ మేళా ద్వారా మహిళలకు అవగాహన కలుగుతుందని తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తుల ద్వారా పారదర్శకంగా స్టాళ్లను కేటాయించి, దళారీ వ్యవస్థకు తావులేకుండా చర్యలు తీసుకున్నామని మంత్రి వివరించారు. గ్రామీణ ఉత్పత్తులకు విస్తృత ప్రచారం కల్పించడంతో పాటు, ఇతర రాష్ట్రాల మహిళా పారిశ్రామికవేత్తల అనుభవాలను తెలుసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నాలెడ్జ్ సెంటర్ ద్వారా ప్రభుత్వ పథకాలు, ఉత్పత్తుల ప్యాకింగ్, బ్రాండింగ్, ధరల నిర్ణయం, మార్కెటింగ్‌పై శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థల సహకారంతో తక్కువ వడ్డీ రుణాలు, వివిధ ఆర్థిక పథకాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య రంగాల్లోని ఉపాధి అవకాశాలపై కూడా మహిళలకు మార్గదర్శనం చేస్తున్నామన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు ప్రతి జిల్లానుంచి 300 మంది మహిళా పారిశ్రామికవేత్తలను తీసుకొచ్చి సరస్ మేళా, నాలెడ్జ్ సెంటర్ ద్వారా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. మేళాలో నిర్వహించే శిక్షణ కార్యక్రమాలను అధికారిక యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేసి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నేషనల్ సరస్ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హాజరుకానున్నారని తెలిపారు. ఈ వేదిక గ్రామీణ మహిళల ఉత్పత్తులకు మార్కెట్‌ను విస్తరించడంతో పాటు, మహిళా పారిశ్రామికవేత్తలకు మరిన్ని అవకాశాలు కల్పిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉద్యోగాల కల్పనలో టీడీపీ ముందంజ

- 14సార్లు డీఎస్సీ నిర్వహించిన ఘనత టీడీపీదే
- 1.96 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాం
- ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగిన పదో తరగతి ఉత్తీర్ణత శాతం
- బ్రాహ్మణ నిరుద్యోగ యువత డీఎస్సీ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

-బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్

మంగళగిరి (చైతన్య రథం): విద్యతోనే వికాసం సాధ్యమని బలంగా నమ్మిన తెలుగుదేశం పార్టీ దశాబ్దాలుగా నిరుద్యోగుల కన్నీళ్లు తుడుస్తూ కొలువుల కల్పనకు పెద్దపీట వేస్తోందని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్ స్పష్టం చేశారు. నేడు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర చరిత్రలో రికార్డు స్థాయిలో 14 సార్లు డీఎస్సీ నిర్వహించిన ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని, ఇప్పటివరకు సుమారు 1.96 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉపాధ్యాయ కొలువులు అందించిన చరిత్ర చంద్రబాబు నాయుడుదని కొనియాడారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపుతోందని తెలిపారు.

నారా లోకేష్ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవాత్మక ఫలితాలు కనిపిస్తున్నాయని బుచ్చి రాంప్రసాద్ పేర్కొన్నారు. గతంలో 72 శాతంగా ఉన్న ప్రభుత్వ బడుల పదో తరగతి ఉత్తీర్ణత శాతం నేడు 76నుంచి78 శాతానికి పెరిగిందని వివరించారు. గత పాలకుల హయాంలో కార్పొరేట్ విద్యాసంస్థల ఫలితాలే ప్రముఖంగా ప్రచారమయ్యేవని, కానీ నేడు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని పత్రికల్లో ముఖచిత్రంగా రావడం విద్యావ్యవస్థలో వచ్చిన మార్పునకు నిదర్శనమన్నారు. చదువుతో పాటు విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వివరించారు. తల్లిదండ్రులను గౌరవించడం, గురువుల పాదపూజ చేయడం వంటి భారతీయ సనాతన సంప్రదాయాలను ప్రోత్సహిస్తూ లోకేష్ స్వయంగా ఆచరించి ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావును భాగస్వామిగా చేసుకొని విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, సంస్కారం, బాధ్యతాయుత ప్రవర్తనపై ప్రత్యేక పుస్తకాన్ని విడుదల చేశారని గుర్తుచేశారు.గత వైసీపీ పాలనలో విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాల బారిన పడే దౌర్భాగ్య పరిస్థితులు దాపురిస్తే, కూటమి ప్రభుత్వం ఆ దురాచారాలను అరికట్టి విద్యార్థుల్లో సంస్కారాన్ని, నైతిక విలువలను నేర్పుతోందని తెలిపారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి 25 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా మంత్రి లోకేష్ పరిశ్రమలను రప్పిస్తూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.

రాష్ట్రంలోని బ్రాహ్మణ నిరుద్యోగ యువత ప్రభుత్వం క్రమం తప్పకుండా విడుదల చేస్తున్న జాబ్ క్యాలెండర్, డీఎస్సీ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని బుచ్చి రాంప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే బ్రాహ్మణ అభ్యర్థులకు



ఉచిత శిక్షణ తరగతులు, స్టడీ మెటీరియల్, సమగ్ర మార్గదర్శకత్వాన్ని బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. అర్హులైన బ్రాహ్మణ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు సాధించేలా కార్పొరేషన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని, అవసరమైన వారు బ్రాహ్మణ కార్పొరేషన్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

# కొలువుల జాతరకు కూటమి చిరునామా

- 150 రోజుల్లో 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ
- మరో 2,721 పోస్టులతో రెండో డీఎస్సీ నోటిఫికేషన్
- 14 డీఎస్సీల ద్వారా 1,96,619 మందికి ఉద్యోగాలు
- జగన్ పాలనలో ఉపాధ్యాయులకు వేధింపులు.. కూటమి పాలనలో నైపుణ్యాభివృద్ధి
- గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఎం సుగుణమ్మ



అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కొలువుల జాతరతో సరికొత్త చరిత్ర సృష్టిస్తోందని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే తమ ప్రభుత్వ పాలనా విధానమని ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఎం సుగుణమ్మ స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యారంగంలో సంస్కరణలు చేపడుతూ, నిరుద్యోగ యువతకు పారదర్శకమైన డీఎస్సీ నియామకాల ద్వారా వేలాది ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో యువతకు అన్యాయం జరిగిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యమిస్తోందని సుగుణమ్మ అన్నారు. కూటమి ప్రభుత్వం సాధిస్తున్న విజయాలను చూసి ఓర్వలేక వైసీపీ అధినేత జగన్ విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో పింక్ డైమండ్‌వంటి ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించిన జగన్.. ఐదేళ్ల పాలనలో నిరుద్యోగ యువతను నిరాశకు గురిచేశారని విమర్శించారు. వైసీపీకి ప్రజలు ఇప్పటికే గుణపాఠం చెప్పారని, జగన్ వ్యాఖ్యలను విశ్వసించే పరిస్థితి లేదని అన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 156 రోజుల్లోనే 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి రికార్డు సృష్టించిందని సుగుణమ్మ తెలిపారు. మెగా డీఎస్సీ పూర్తయిన వెంటనే మరో 2,721 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి రెండో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసినట్టు చెప్పారు. ఇందులో సాధారణ పాఠశాలల్లో 2,111 పోస్టులు, దివ్యాంగ విద్యార్థుల కోసం 350 ప్రత్యేక పోస్టులు, గురుకులాల్లో 260 పోస్టులు, రెసిడెన్షియల్ సంస్థల్లో 68 పోస్టులు, మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో 15 పోస్టులు ఉన్నాయని వివరించారు. ఎస్సీ, ఎస్టీ యువతకు నియామకాల్లో ప్రాధాన్యమివ్వడంతో పాటు, కాంట్రాక్టు లెక్చరర్ల సేవలను పునరుద్ధరించి వారి కుటుంబాలకు అండగా నిలిచామని తెలిపారు. ఉపాధ్యాయులపై అనవసర యాప్‌ల భారం తగ్గించడంతోపాటు, సాల్ట్ కార్యక్రమం ద్వారా వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు. 1994 నుంచి 2025 వరకు 14 డీఎస్సీల ద్వారా 1,96,619 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని గుర్తుచేశారు. అధికారంలోకి రాగానే డీఎస్సీ ఫైలుపై తొలి సంతకం చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రబాబు, సుమారు 148 రోజుల్లో నియామక ప్రక్రియను పూర్తి చేసిన విద్యాశాఖ మంత్రి లోకేష్‌ను ఆమె అభినందించారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయులకు మద్యం దుకాణాల వద్ద కాపలా విధులు అప్పగించడంతో పాటు, మరుగుదొడ్ల శుభ్రం చేయించడం, వివిధ యాప్‌లు, నాడు-నేడు ఫొటోల పేరుతో ఇబ్బందులకు గురిచేయడం జరిగిందని సుగుణమ్మ విమర్శించారు. కూటమి పాలనలో పాఠశాలల్లో మెరుగైన వాతావరణం కల్పిస్తూ, ఉపాధ్యాయులు గౌరవప్రదంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం

చైతన్యరథం




## విజయవాడలో తొలిసారిగా జాతీయ స్థాయి 'సరస్ ఆజీవిక మేళా'

# నేడు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రారంభం

- 34 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 1,000 మంది మహిళా పారిశ్రామికవేత్తలు..
- 650కి పైగా స్టాళ్లతో కృష్ణా తీరంలో 'మినీ ఇండియా'
- గ్రామీణ మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిద్దాం: కేంద్ర మంత్రి చౌహాన్
- 'వోకల్ ఫర్ లోకల్', 'ఆత్మనిర్భర్ భారత్' బలోపేతానికి కృషి




విజయవాడ/న్యూఢిల్లీ (చైతన్య రథం): గ్రామీణ మహిళా పారిశ్రామికవేత్తల నైపుణ్యానికి జాతీయ స్థాయిలో గుర్తింపు కల్పిస్తూ, వారి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ అవకాశాలను అందించడమే లక్ష్యంగా విజయవాడలో 'నేషనల్ సరస్ ఆజీవిక మేళా–2026' నిర్వహిస్తున్నారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చొరవతో కృష్ణా నదీ తీరంలోని పున్నమి ఘాట్ వేదికగా మేళాను ఏర్పాటు చేశారు. ఢిల్లీ–ఎన్‌సీఆర్ ప్రాంతం వెలుపల జాతీయ స్థాయిలో సరస్ మేళా నిర్వహించడం ఇదే తొలిసారి. నేడు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ మేళాను ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో పాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ తదితర ప్రముఖులు పాల్గొననున్నారు.

### గ్రామీణ మహిళలకు జాతీయ వేదిక

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో జాతీయ స్థాయి కార్యక్రమాలను దేశంలోని వివిధ ప్రాంతాలకు విస్తరించాలన్న లక్ష్యంలో భాగంగా ఈ మేళాను విజయవాడలో నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల మహిళలు తయారు చేస్తున్న సంప్రదాయ ఉత్పత్తులకు గుర్తింపు, మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించడంతో పాటు వారిని స్వయం ఉపాధి నుంచి విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం దోహదపడనుంది.

దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన–జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సహకారంతో నిర్వహిస్తున్న మేళాలో దేశవ్యాప్తంగా 34 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి సుమారు 1,000 మంది మహిళా పారిశ్రామికవేత్తలు, చేతివృత్తుల కళాకారులు పాల్గొంటున్నారు. సంప్రదాయ చేనేత వస్త్రాలు, హస్తకళలు, సేంద్రియ ఉత్పత్తులు, గృహోపకరణాలు తదితరాలను ప్రదర్శించి విక్రయించేందుకు 650కి పైగా స్టాళ్లను ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల సంస్కృతి, సంప్రదాయాలు, కళానైపుణ్యాలు ఒకే వేదికపై కనిపించనుండటంతో పున్నమి ఘాట్‌లో 'మినీ ఇండియా' ఆవిష్కృతం కానుంది.

### ఆరు కోట్ల 'లక్షపతి దీదీల' లక్ష్యం

గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రతీకగా నిలుస్తున్న 'లక్షపతి దీదీ' కార్యక్రమానికి ఈ మేళా ప్రత్యేక ప్రాధాన్యమివ్వనుంది. దేశవ్యాప్తంగా ఆరు కోట్లమంది మహిళలను లక్షపతి దీదీలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని ప్రజలకు తెలియజేసే ప్రత్యేక చిత్రాన్ని ప్రదర్శించనున్నారు. రాష్ట్రపతి, కేంద్ర మంత్రి సమక్షంలో 'లక్షపతి దీదీ సంకలనం', 'సరస్ శక్తి అప్లికేషన్'లను ప్రారంభించనున్నారు. మహిళలు తమ ఉత్పత్తులను స్థానిక మార్కెట్లకే పరిమితం చేయకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విక్రయించేందుకు అవసరమైన పరిజ్ఞానాన్ని అందించడం ఈ కార్యక్రమంలోని మరో కీలక అంశం.

### దేశీయ వంటకాలతో 'ఇండియా ఫుడ్ కోర్ట్'

మేళాలో ఏర్పాటు చేస్తున్న 'ఇండియా ఫుడ్ కోర్ట్' సందర్శకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. 28 రాష్ట్రాలకు చెందిన 200 మందికి పైగా మహిళా చెఫ్‌లు తమ ప్రాంతాల సంప్రదాయ వంటకాలను ప్రత్యక్షంగా తయారు చేసి అందించనున్నారు. లిట్టీ చోఖా, హైదరాబాదీ దమ్ బిర్యానీ, మక్కే ది రోటీ–సర్సన్ కా సాగ్ వంటి ప్రాంతీయ వంటకాలతో దేశంలోని విభిన్న ఆహార సంస్కృతులను పరిచయం చేయనున్నారు.

### కళానైపుణ్యాల ప్రత్యక్ష ప్రదర్శనలు

సందర్శకులకు గ్రామీణ చేతివృత్తులపై అవగాహన కల్పించేందుకు 'లక్షపతి దీదీ', నాలెడ్జ్, కన్వర్జెన్స్, లైవ్ డెమాన్‌స్ట్రేషన్ పేరిట ప్రత్యేక పెవిలియన్లను ఏర్పాటు చేశారు. కుండల తయారీ, ఎంబ్రాయిడరీ, నేత తదితర చేతివృత్తుల పనితీరును కళాకారులు ప్రత్యక్షంగా ప్రదర్శించనున్నారు.

అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, నాబార్డ్‌తో పాటు ప్రముఖ పారిశ్రామిక సంస్థలకు చెందిన నిపుణులు మహిళా పారిశ్రామికవేత్తలకు ఉత్పత్తుల ప్యాకేజింగ్, బ్రాండింగ్, ఈ–కామర్స్ ద్వారా విక్రయాలు వంటి అంశాల్లో శిక్షణ, అవగాహన కల్పించనున్నారు. తద్వారా వారి ఉత్పత్తులకు మరింత విస్తృతమైన మార్కెట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని నిర్వాహకులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

### మహిళా పారిశ్రామికవేత్తలతో రాష్ట్రపతి ముఖాముఖి

మేళా ప్రారంభోత్సవం అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వివిధ స్టాళ్లను సందర్శించి మహిళా పారిశ్రామికవేత్తలతో మాట్లాడనున్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన 'లక్షపతి దీదీలతో' కలిసి భోజనం చేసే కార్యక్రమం కూడా ఉండనుంది. మహిళల కృషి, విజయగాథలకు జాతీయ స్థాయిలో గుర్తింపు కల్పించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. గ్రామీణ మహిళల శ్రమ, నైపుణ్యం, సృజనాత్మకతతో రూపొందిన ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేయడంతో పాటు వారికి ఆర్థికంగా మరింత స్వావలంబన కల్పించేందుకు ఈ మేళా దోహదపడనుంది. విజయవాడతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై గ్రామీణ మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ విజ్ఞప్తి చేశారు. స్థానిక ఉత్పత్తులకు ఆదరణ పెంచడం ద్వారా 'వోకల్ ఫర్ లోకల్', 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాలను బలోపేతం చేయవచ్చని ఆయన పేర్కొన్నారు.

# బీసీల ఆత్మగౌరవానికి పునాది తెలుగుదేశం

1982లో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ ని స్థాపించిన తర్వాతనే రాష్ట్ర రాజకీయాల్లో బీసీ సాధికారతకు కొత్త పునాది పడింది. అప్పటివరకు కొన్ని వర్గాలకే పరిమితమైన రాజకీయ అధికారాన్ని గ్రామ స్థాయి వరకు చేర్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కింది. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, పంచాయతీ రాజ్, పురపాలక వ్యవస్థల్లో బీసీలకు 20% రిజర్వేషన్లు ప్రవేశపెట్టి వేలాది మంది సామాన్య బీసీ నాయకులు సర్పంచ్‌లుగా, ఎంపీపీలుగా, మున్సిపల్ చైర్మన్లుగా ఎదిగే అవకాశం కల్పించారు. నామినేటెడ్ పదవుల్లో, ఎమ్మెల్యే, ఎంపీ సీట్ల కేటాయింపులో బీసీ కులాలకు విశేష ప్రాధాన్యత ఇచ్చారు. శాసనసభ, మంత్రివర్గాల్లో అంతకు ముందెన్నడూ లేని విధంగా బీసీలకు కీలక శాఖలు కేటాయించారు. తర్వాత చంద్రబాబు హయాంలో బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా ఆర్థికంగా, రాజకీయంగా నిర్ణయాధికారులుగా మార్చారు. ఆయన హయాంలో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచారు. దీంతో లక్షలాది మంది బీసీ యువకులు, మహిళలు వార్డు మెంబర్లు, సర్పంచ్‌లు, జడ్పీటీసీలు, జడ్పీ చైర్మన్లుగా రాజకీయ స్థిరత్వం పొందారు. కీలక పదవుల్లో శాసనసభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ పదవులను, మంత్రి మండలిలో హోం, ఆర్థిక, రెవెన్యూ వంటి అనేక కీలక శాఖలను బీసీ నాయకులకు అప్పగించడం... టీటీడీ ధర్మకర్తల మండలితో పాటు రాష్ట్రస్థాయి కార్పొరేషన్లు, దేవస్థానాల కమిటీల్లో బీసీలకు చట్టబద్ధమైన ప్రాతినిధ్యం ఇవ్వడం జరిగింది.

**తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక ముఖ్యమైన మలుపు**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో బీసీలది నిర్ణయాత్మక పాత్ర. జనాభాలో గణనీయమైన వాటా కలిగిన వెనుకబడిన వర్గాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలు. కులవృత్తులే జీవనాధారంగా, రెక్కల కష్టమే పెట్టుబడిగా, సామాజిక వివక్ష ఎదుర్కొంటూ తరతరాలుగా జీవిస్తున్న ఈ వర్గాలకు రాజకీయ అధికారం, ఆర్థిక స్వావలంబన, విద్య, ఉపాధి కల్పించడం ఏ ప్రభుత్వానికైనా ప్రధాన బాధ్యత. కానీ బీసీలను ఓటు బ్యాంకుగా చూసే రాజకీయాలకు, వారిని పాలనలో భాగస్వాములుగా చేసిన పాలనకు మధ్య ఎంతో వ్యత్యాసం ఉంది. బీసీలకు గౌరవం అంటే ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి మభ్యపెట్టడం కాదు. నిర్ణయాధికారంలో భాగం కల్పించడం, వారి పిల్లలకు ఉన్నత విద్య అందించడం, కులవృత్తులకు ఆధునిక సాంకేతికతను జోడించడం, ఉపాధి అవకాశాలు పెంచడం, సామాజికంగా తలెత్తుకుని బతికే పరిస్థితులు కల్పించడం. కావున గత పాలకుల విధానాలను పరిశీలిస్తే బీసీలకు ఎవరు ఏం చేశారో, ఎవరి హామీలు ఎంతవరకు అమలయ్యాయో స్పష్టమవుతుంది. బీసీలకు ప్రత్యేక గుర్తింపు, రాజకీయ ప్రాధాన్యం కల్పించడంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక ముఖ్యమైన మలుపు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సామాజిక న్యాయం, పేదల సంక్షేమం, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యం ఇచ్చారు. బీసీలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా కాకుండా రాజకీయాల్లో భాగస్వాములుగా చూడాలన్న ఆలోచనకు ఆయన పాలనలో ప్రాధాన్యం లభించింది. రాజకీయ వ్యవస్థలో బీసీలకు ప్రాతినిధ్యం కల్పించేందుకు 20% రిజర్వేషన్ల నిర్ణయం ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది. స్థానిక పాలనలో తమ సమస్యలను తామే ప్రస్తావించుకునే అవకాశం బీసీ వర్గాలకు మరింత విస్తరించింది. బీసీ రాజకీయ చైతన్యానికి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక ముఖ్యమైన అధ్యాయం అని చెప్పాలి.

**బీసీలు సమాజ ప్రగతి రథానికి చక్రాలు, ఇరుసులు**

ఎన్టీఆర్ ప్రారంభించిన రాజకీయ ప్రాతినిధ్య విధానాన్ని చంద్రబాబునాయుడు తన పాలనా కాలంలో మరింత ముందుకు తీసుకెళ్లారు. 1995లో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 34 శాతానికి పెంచి పంచాయతీరాజ్ సంస్థల్లో బీసీల భాగస్వామ్యాన్ని విస్తరించేందుకు ప్రాధాన్యం ఇచ్చారు. గ్రామ పంచాయతీ నుంచి మండల పరిషత్, జిల్లా పరిషత్ వరకు స్థానిక సంస్థలు ప్రజల రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేసే కీలక వేదికలు. గ్రామాల్లో రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, పాఠశాలలు, స్థానిక అభివృద్ధి పనుల విషయంలో నిర్ణయాలు తీసుకునే వ్యవస్థల్లో బీసీలకు ప్రాతినిధ్యం పెరగడం వల్ల వారి సమస్యలను అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లే అవకాశాలు విస్తరిస్తాయి. రాజకీయ పదవి అనేది కేవలం హోదా కాదు. అది ఒక సామాజికవర్గానికి లభించే గుర్తింపు, ఆత్మగౌరవానికి ప్రతీక, తమ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములయ్యే అవకాశం. అందుకే బీసీలకు రిజర్వేషన్లు పెంచడం తెలుగుదేశం పార్టీ రాజకీయ విధానంలో ప్రాధాన్యమైన అంశంగా నిలిచింది. చంద్రబాబు హయాంలో బీసీలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి సంక్షేమ కార్యక్రమాలు, కార్పొరేషన్లు, వృత్తి ఆధారిత సహాయ పథకాలు వంటి అంశాలకూ ప్రాధాన్యం ఇచ్చారు. బీసీ నాయకులకు కీలక శాఖల బాధ్యతలు ఇవ్వడం, విధాన నిర్ణయాల్లో వారి అభిప్రాయాలకు ప్రాధాన్యం కల్పించడం, పార్టీ సంస్థల్లో నిర్ణయాధికార స్థానాలు కల్పించారు. అయిదు కోట్ల జనాభాలో 50 శాతం వున్న 139 కులాలుగా విస్తరించి వున్న వెనుకబడిన కులాలు బీసీలు. సమాజ ప్రగతి రథానికి చక్రాలు, ఇరుసులు. ఆ బలహీనవర్గాల శ్రేయం సమాజానికి హితం. ప్రభుత్వానికి బలం, ఇది చంద్రబాబు ఆలోచన... వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే సిద్ధాంతాలను ఆచరణలో చూపిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్. ఆ విధంగానే రాష్ట్ర జనాభాలో సగం వున్న బీసీలకు విధాన నిర్ణయాధికారాల్లో మిగతా వారితో సమానంగా గౌరవప్రదమైన హోదా దక్కాలన్నది చంద్రబాబు తపన,ఆశయం. ఇప్పుడు జరగ బోతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బీసీలకు 40 పర్సెంట్ పైగా టిక్కెట్లు కేటాయించాలని నిర్ణయించి బీసీల రాజకీయ సాధికారతకు పెద్ద పీట వేసింది.




**జగన్ నయవంచనకు నిదర్శనం**

స్థానిక సంస్థలు ఎన్నికలు రావడంతో మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి బీసీ మంత్రం జపిస్తున్నారు. బీసీల పట్ల ఎనలేని ప్రేమ ఒలకబోస్తున్నారు. వారి చుట్టూ రాజకీయాలు చేస్తున్నారు. వారిని ఎంతో ఉద్ధరించినట్లు మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. అబద్ధాలు చెప్తూ బీసీల ఓట్లకు గాలం వేస్తున్నారు. గత ఐదేళ్లుగా బీసీలను నిలువునా మోసం చేశారు. మేనిఫెస్టోలో బీసీలకు ఇచ్చిన ఎన్నో హామీలను గాలికొదిలేశారు. పలు పథకాలను కాగితాలకే పరిమితం చేశారు. గతంలో ఉన్న ఎన్నో పథకాలను రద్దు చేశారు. ఇప్పుడు తన రాజకీయ మనుగడ కోసం మళ్లీ బీసీ కార్డును బయటకు తీసి తానే వారి ఏకైక శ్రేయోభిలాషినని నమ్మించే ప్రయత్నం చేయడం ఆయన నయవంచనకు నిదర్శనం. ఐదేళ్లలో బీసీ సబ్ ప్లాన్ నిధులు దాదాపు రూ.లక్షా 30వేల కోట్ల నిధులను దారి మళ్లించారు. జీవో నెం.217తో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15 లక్షల మంది మత్స్యకారుల్ని రోడ్డునపడేసి దాదాపు 15.74 లక్షల మంది మత్స్యకారులు ఉంటే మత్స్యకార భరోసాను లక్ష మందికే పరిమితం చేశారు. రాష్ట్రంలో 3.50 లక్షలు మందికి పైగా చేనేతలు ఉంటే 'నేతన్న నేస్తం' పేరుతో 81వేల మందికే 24 వేలు ఇచ్చి మిగిలిన వారికి మొండిచెయ్యి చూపించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఆదరణ పథకం ద్వారా 124 కుల వృత్తులకు చెందిన వారికి రూ.964 కోట్ల విలువైన 341 రకాల పనిముట్లను 90 శాతం సబ్సిడీపై అందిస్తే ఆ పథకాన్ని రద్దు చేసిన పాపి జగన్. స్థానిక సంస్థల్లో బీసీలకు ఉన్న రిజర్వేషన్లను 34శాతం నుంచి 24శాతానికి తగ్గించి బీసీలు 16,800లకు పైగా స్థానిక సంస్థల్లో పదవులు కోల్పోయే విధంగా చేసిన ఘనుడు జగన్. ఎప్పటి నుంచో బీసీల ఆధీనంలో వున్న అసైన్డ్ భూమి 8వేల ఎకరాలను సెంటు స్థలం పేరుతో బలవంతంగా గుంజుకొన్నారు. డీఎస్సీ, ఏపీపీఎస్సీ, పోలీస్ నోటిఫికేషన్లు, ఇతర ఖాళీలు భర్తీ చేయకుండా బీసీ యువతను రోడ్డున పడేసిన, బీసీ యువత కోసం తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన విదేశీ విద్య, (రూ.10లక్షల ఆర్థిక సాయం) విద్యోన్నతి, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకాలను రద్దు చేశారు జగన్. రాష్ట్ర విద్యారంగాన్ని భ్రష్టుపట్టించి బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను దూరం చేసి బీసీ యువతను అటు విద్యకు, ఇటు ఉపాధికి దూరం చేసి ఇసుక పాలసీ రద్దు చేసి 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులను రోడ్డున పడవేసిన జగన్ రెడ్డి బీసీలను ఉద్ధరించినట్టు చెప్పుకోవడం సిగ్గుచేటు.

**స్వతంత్ర చరిత్రలో జగన్ రెడ్డి బీసీలకు ద్రోహం, దగా!**

రాష్ట్రంలోని యూనివర్శిటీల్లో దాదాపు 16 యూనివర్శిటీలకు వైస్ చాన్సలర్లుగా తన సామాజికవర్గం వారినే నియమించు కున్నారు. ప్రభుత్వ సలహాదారులుగానూ తన వారినే నియమించుకున్నారు. వెయ్యికి పైగా నామినేటెడ్ పదవుల్లో ఎంత మంది బీసీలు వున్నారో చెప్పలేదు. ప్రభుత్వ న్యాయవాదులు సహా రాష్ట్రంలోని అన్ని కీలక నామినేటెడ్ పదవుల్లో తెలుగుదేశం ప్రభుత్వం బీసీలను నియమిస్తే... తానుమాత్రం మొత్తం తన సామాజికవర్గం వారితోనే నింపుకున్నారు. తెలుగుదేశం హయాంలో యూనివర్శిటీ వీసీలుగా బీసీలను నియమిస్తే జగన్ రెడ్డి వచ్చాక వారందరినీ బెదిరించి, రాజీనామాలు చేయించి సొంత సామాజికవర్గం వారిని నియమించుకున్నారు. అంతే కాదు బీసీలపై ఉక్కు పాదం మోపి, వారి హక్కులను కాలరాసి ఎన్నో ఏళ్లుగా ప్రజా ప్రతినిధులుగా మచ్చలేని బీసీ నాయకుల ఇళ్ల పైకి అర్ధరాత్రి వందలమంది పోలీసులను పంపించి వారిని దొంగల్లాగా బయటకు లాక్కొస్తూ వారిపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తూ వారి ఇళ్లను కూలగొట్టిస్తున్నారు. వారి ఆస్తులను ధ్వంసం చేస్తూ ఐదేళ్లలో 300 మంది బీసీ నేతలను హత్య చేసి ఇంకా వారిని ఉద్ధరించినట్లు చెప్పుకోవడం జగన్ రెడ్డి అబద్ధాలకు నిలువెత్తు నిదర్శనం. బీసీలను ఐదేళ్ల రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అణగదొక్కి ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని తన రాజకీయ అవసరాలు నెరవేర్చుకునేందుకు జగన్నాటకం ఆడుతున్నారు. స్వతంత్ర చరిత్రలో జగన్ రెడ్డి బీసీలకు ద్రోహం, దగా మోసం చేశారు. ఆయన దుర్మార్గమైన ప్రజాకంటక పాలనతో రాష్ట్రంలోని బీసీలు అత్యంత గడ్డు పరిస్థితులు ఎదుర్కొన్నారు. ఏది ఏమైనా బీసీల ఆత్మగౌరవానికి పునాది తెలుగుదేశమే అని చెప్పాలి.

- నీరుకొండ ప్రసాద్

# డ్వాక్రా సంఘాల సొమ్ము స్వాహా

- రూ.16 లక్షలకు పైగా కాజేశారంటూ ఆర్పీపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు
- పిత్రార్జిత భూముల కబ్జా.. ఇంటి స్థలాల ఆక్రమణపై ఫిర్యాదులు
- నకిలీ ప్రామిసరీ నోట్లతో బెదిరింపులు.. రూ.22.50 లక్షలు, బంగారం కాజేసి దౌర్జన్యం
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన ఏపీ హౌసింగ్ బోర్డు ఛైర్మన్



మంగళగిరి (చైతన్య రథం): డ్వాక్రా సంఘాల సొమ్ము స్వాహా నుంచి పిత్రార్జిత భూముల ఆక్రమణ వరకు.. నకిలీ పత్రాలతో మోసాలు, ఇంటి స్థలాల కబ్జా యత్నాలు, బెదిరింపులు, ఉపాధి సమస్యలపై బాధితులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏపీ హౌసింగ్ బోర్డు ఛైర్మన్ బత్తుల తాతయ్య బాబు నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు అర్జీలు సమర్పించారు. వారి సమస్యలను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

### డ్వాక్రా సంఘాల సొమ్ము స్వాహాపై ఫిర్యాదు

గుంటూరుకు చెందిన షేక్ హసీనా, కోనేటి సుభాషిణి.. శ్రీనివాసరావుపేట పరిధిలో 25 డ్వాక్రా సంఘాలకు రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరిస్తున్న షేక్ గౌసియా బేగంపై ఫిర్యాదు చేశారు. సంఘాల పొదుపు మొత్తాలను బ్యాంకుల్లో జమ చేయకుండా దారిమళ్లించడంతో పాటు, వ్యక్తిగత అవసరాల పేరుతో నగదు, యూపీఐ ద్వారా అప్పులు తీసుకుని తిరిగి చెల్లించడం లేదని ఆరోపించారు. బిస్మిల్లా డ్వాక్రా గ్రూపునకు చెందిన రూ.3.53 లక్షల పొదుపు సొమ్ముతో పాటు, వ్యక్తిగతంగా రూ.2.80 లక్షలు, ఆస్తి పత్రాలను తాకట్టు పెట్టి మరో రూ.10 లక్షలు తీసుకున్నారని తెలిపారు. మొత్తం రూ.16 లక్షలకు పైగా తమ సొమ్ము తిరిగి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు అడిగితే గౌసియా బేగం, ఆమె కుటుంబ సభ్యులు దుర్భాషలాడుతూ దాడికి యత్నించారని ఆరోపించారు. సంబంధిత వ్యక్తులతో పాటు వారికి సహకరిస్తున్న వారిపై చర్యలు తీసుకుని తమ సొమ్ము తిరిగి ఇప్పించాలని కోరారు.

### నకిలీ పత్రాలతో పిత్రార్జిత భూమి కబ్జా

వైఎస్సార్ జిల్లా వీఎన్ పల్లె మండలం కదిరేపల్లికి చెందిన వెంకటరమణ తన పిత్రార్జిత భూమిని అక్రమంగా ఆక్రమించుకున్నారని ఫిర్యాదు చేశారు. తమ కుటుంబానికి చెందిన 5.48 ఎకరాల భూమిలో 4.22 ఎకరాలను పాలెం శ్రీదేవి, భీం సునీల్ కుమార్ తప్పుడు పత్రాలతో తమ పేర్లపై ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం 1.26 ఎకరాలు మాత్రమే తన పేరుపై మిగిలాయని తెలిపారు. ఈ వ్యవహారంపై పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని, భూమిని తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.

### ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటూ బెదిరింపులు

అనంతపురానికి చెందిన వెంకటమ్మ తన ఇంటి నిర్మాణ పనులకు పొరుగింటి వ్యక్తి నాగభూషణం అడ్డుపడుతున్నారని ఫిర్యాదు చేశారు. అన్ని అనుమతులు, ఇంటి పత్రాలు ఉన్నప్పటికీ ప్లాస్టరింగ్ పనులు చేయనివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, నిర్మాణం కొనసాగిస్తే గోడలు కూల్చేస్తానని బెదిరిస్తున్నారని తెలిపారు. గతంలో స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. గత అక్టోబర్ 2న తమపై దాడి కూడా జరిగిందని పేర్కొంటూ, ఇంటి నిర్మాణానికి ఆటంకాలు తొలగించి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

### నకిలీ ప్రామిసరీ నోట్లతో బెదిరింపులు

గుంటూరుకు చెందిన కోనేటి కబ్బయ్య, ఆయన భార్య సుభాషిణి తమను ఆర్థికంగా మోసం చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని చింతకాయల రామారావు, ఆయన భార్య నాగమల్లేశ్వరి తదితరులపై ఫిర్యాదు చేశారు. వ్యాపార అవసరాల కోసం తీసుకున్న రూ.లక్ష అప్పుకు సంబంధించిన పత్రాలను అడ్డుపెట్టుకుని, మరో రెండు నకిలీ ప్రామిసరీ నోట్లు సృష్టించి తమకు ఎదురు బాకీ ఉన్నట్లు వేధిస్తున్నారని ఆరోపించారు. అలాగే, రామారావు తమ నుంచి విడతల వారీగా రూ.22.50 లక్షలు తీసుకున్నారని, ఆయన భార్యకు రూ.1.32 లక్షల విలువైన మూడు సవర్ల బంగారు గాజులు చేయించి ఇచ్చామని తెలిపారు. తమ సొమ్ము తిరిగి అడిగితే దుర్భాషలాడుతూ బెదిరిస్తున్నారని, గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి వద్ద, వ్యాపార ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ కుటుంబానికి రక్షణ కల్పించి, న్యాయం చేయాలని కోరారు.

### కన్నవారే ఇంటి నుంచి గెంటేశారని వృద్ధురాలి ఆవేదన

తిరుపతి జిల్లా పాకాల మండలం గుండ్లగుట్టపల్లికి చెందిన లక్ష్మమ్మ తనకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి స్థలం నుంచి కుటుంబ సభ్యులే బలవంతంగా బయటకు గెంటేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 2006లో మంజూరైన 2.5 సెంట్ల స్థలంలో సొంతంగా ఇల్లు నిర్మించుకుని, పన్నులు చెల్లిస్తూ జీవిస్తున్నానని తెలిపారు. తన పెద్ద కుమారుడు మరణించిన తర్వాత పెద్ద కోడలు జే. బంగారమ్మ, మనవళ్లు జే. అశోక్, గోపి, చెంగల్రాయులు మరికొందరితో కలిసి తనను ఇంటి నుంచి బయటకు పంపించారని ఆరోపించారు. ప్రస్తుతం బంధువుల ఇళ్లలో తలదాచుకుంటున్నానని, గతంలో రెవెన్యూ, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని పేర్కొన్నారు. తన ఇంటిలో తిరిగి నివసించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### హోటల్ మూసివేతతో ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన

కర్నూలు జిల్లా డోన్‌కు చెందిన ఆర్. మాధవప్ప తన హోటల్‌ను రాత్రి 11 గంటలకే మూసివేయాలని పోలీసులు ఒత్తిడి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన న్యూ భారత్ హోటల్ ద్వారా గత 30 ఏళ్లుగా 30 నుంచి 35 ఎస్సీ, ఎస్టీ, బీసీ కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నానని తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం సీసీ కెమెరాలు, ప్రైవేట్ సెక్యూరిటీ ఏర్పాటు చేసినప్పటికీ, పోలీసులు రాత్రివేళ హోటల్‌కు పరదాలు కట్టి మూసివేయిస్తున్నారని ఆరోపించారు. దీంతో వ్యాపారం దెబ్బతిని బ్యాంకు ఈఎంఐలు, విద్యుత్ బిల్లులు చెల్లించలేకపోతున్నానని, సిబ్బందికి జీతాలు ఇవ్వడం కూడా కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం వ్యాపారం కొనసాగించేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

### 35 సెంట్ల భూమికి డీ-పట్టా ఇవ్వాలని విజ్ఞప్తి

శ్రీకాకుళం జిల్లా నర్సయ్యపేటకు చెందిన మైలపల్లి నర్సింగరావు తనకు కేటాయించిన 35సెంట్ల ప్రభుత్వ భూమికి డీ-పట్టా మంజూరు చేయాలని కోరారు. తనకు సొంత భూమి లేకపోవడంతో 2016లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి సమస్యను వివరించానని, నర్సయ్యపేట ఎలిమెంటరీ స్కూల్ పక్కన ఉన్న స్థలాన్ని కేటాయించాలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. అప్పటి నుంచి ఆ స్థలంలో జీడి మొక్కలు పెంచుకుంటూ జీవనం సాగిస్తున్నానన్నారు. అయితే, పక్కనే ఉన్న రైతు ఆ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పలుమార్లు అధికారులకు దరఖాస్తులు ఇచ్చినా పట్టా మంజూరు కాలేదని, భూమిపై హక్కులు కల్పించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

వీటితో పాటు పింఛన్లు, రేషన్, ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన సమస్యలపై పలువురు అర్జీలు సమర్పించారు. ఉద్యోగాల కోసం కొందరు రెజ్యూమెలు అందించగా, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మరికొందరు ఆర్థికసాయం కోరారు. బాధితుల నుంచి అర్జీలు స్వీకరించిన బత్తుల తాతయ్యబాబు, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## టీటీడీ కల్తీ నెయ్యి కేసులో కీలక మలుపు

### రూ.130 కోట్ల ఆస్తులను జప్తు చేసిన ఈడీ



అమరావతి (చైతన్యరథం): తిరుమల తిరుపతి దేవస్థాన లడ్డూ ప్రసాద తయారీలో కల్తీ నెయ్యి వినియోగం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. దేవస్థానానికి కల్తీ నెయ్యిని సరఫరా చేసిన భోలేబాబా, వైష్ణవి డెయిరీ సంస్థలకు చెందిన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. టీటీడీకి రూ.234.5 కోట్ల విలువైన కల్తీ నెయ్యి సరఫరా చేసినట్లు దర్యాప్తులో వెల్లడైన నేపథ్యంలో భోలే బాబా, శ్రీ వైష్ణవి డెయిరీ, సుకృతి ఫుడ్స్‌కు చెందిన ఆస్తుల అటాచ్ చేసుకున్నట్లు ఈడీ తెలిపింది. ఈ సంస్థలు టెండర్లలో పాల్గొన్న ఫ్రంట్ డెయిరీల ద్వారా టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా చేసినట్లు గుర్తించామని ఈడీ వెల్లడించింది. నకిలీ కొనుగోళ్లు, అమ్మకాలతో లావాదేవీలను నిజమైనవిగా చూపించినట్లు గుర్తించామని తెలిపింది. బ్యాంకు లావాదేవీల ద్వారా చెల్లింపులు చేసి, హవాలా మార్గంలో నగదు వెనక్కి మళ్లించారని భావిస్తోన్నట్లు అధికారులు తెలిపారు. సంస్థల ప్రమోటర్లు విపిన్ జైన్, కైలాష్ చంద్ర మంగ్లా, వారి కుటుంబ సభ్యుల ఆస్తులపైనా చర్యలు తీసుకుంటున్నట్లు వారు వెల్లడించారు.

## విశాఖ పోర్ట్ సరికొత్త రికార్డ్

### 196 రోజుల్లోనే 50 ఎంఎంటీ కార్గో హ్యాండ్లింగ్

విశాఖపట్నం(చైతన్యరథం): సరకు రవాణాలో విశాఖపట్నం పోర్ట్ సరికొత్త రికార్డు సృష్టించింది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో కేవలం 196 రోజుల్లోనే 50 మిలియన్ మెట్రిక్ టన్నుల (ఎంఎంటీ) సరకు రవాణా మైలురాయిని చేరుకుంది. అక్టోబరు 13 నాటికి మొత్తం 5,00,07,081 టన్నుల కార్గోను విజయవంతంగా హ్యాండిల్ చేసినట్లు పోర్ట్ అథారిటీ వెల్లడించింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే.. 17 రోజులు, అంతకుముందు ఏడాదితో పోలిస్తే 28 రోజుల ముందుగానే ఈ ఘనత సాధించినట్లు వివరించింది. అందుకు ట్రాఫిక్ విభాగాన్ని పోర్ట్ ఛైర్ పర్సన్ జె.ఎస్. బింద్రా, డిప్యూటీ ఛైర్‌పర్సన్ రోష్ని అపరాంజి అభినందించారు. ఇదే స్ఫూర్తితో 2026-27 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 100 ఎంఎంటీ సరుకు రవాణా లక్ష్యాన్ని సాధించాలని సిబ్బందికి పిలుపునిచ్చారు. మరో వైపు పోర్టులోని ఎస్‌పీఎం బెర్త్ వద్ద 339.50 మీటర్ల పొడవైన ATREBATES అనే అతిపెద్ద ముడి చమురు నౌకకు బెర్తింగ్ సదుపాయం కల్పించారు. భారీ నౌకల నిర్వహణలో పోర్ట్ మౌలిక సదుపాయాలు, సాంకేతిక సామర్థ్యానికి ఇది నిదర్శనంగా నిలిచింది.



## అనుసంధాన రోడ్డు పనులకు అధిక ప్రాధాన్యం

● రాజవొమ్మంగి మండల పరిధిలోని బీటీ రోడ్లకు ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి శంకుస్థాపన... పాల్గొన్న అధికారులు



రంపచోడవరం (చైతన్యరథం): గ్రామాల మధ్య అనుసంధాన రోడ్ల నిర్మాణాలకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని రాష్ట్ర శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి స్పష్టం చేశారు. రాజవొమ్మంగి మండల పరిధిలోని కింద్ర గ్రామం గంగాలమ్మ తల్లి గుడి జీలుగుల పాడు వరకు నూతనంగా మంజూరైన గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులకు మరియు ముంజవరం తారు రోడ్డు నుండి శివాలయం వరకు మంజూరైన గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమాన్ని బుధవారం APIIC డైరెక్టర్, మండల పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి మాట్లాడుతూ... జీలుగులపాడు గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి రూ.9,99,816లు నిధులు మంజూరైనట్లు తెలిపారు. ముంజవరం తారు రోడ్డు నుండి శివాలయం వరకు రూ.6,53,327లు మంజూరైనట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

**నాణ్యతతో రోడ్ల నిర్మాణం**

VB - G RAM G పథకం ద్వారా మంజూరైన దీనిని నాణ్యతతో చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నిర్మాణాల కోసం కూలీలకు 2000 పనిదినాల కల్పనతో చేయనున్నట్లు పేర్కొన్నారు. రోడ్ల నిర్మాణ ప్రాజెక్టు మొత్తం బడ్జెట్లో రూ.6,14,154లను కేవలం అన్-స్కిల్డ్ లేబర్ వేతనాల కోసం కేటాయించినట్లు తెలిపారు. అలాగే మెటీరియల్స్ కోసం రూ.3,74,109లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ రెండు రోడ్ల నిర్మాణాల ద్వారా గంగాలమ్మ గుడిని దర్శించుకునే భక్తులకు, శివాలయం దర్శించుకునే భక్తులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జీలుగుల పాడు గ్రామ ప్రజలకు, రైతాంగానికి ఉపయోగ పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సమిష్టిగా పనిచేసి అత్యధిక స్థానాలు గెలుచుకుందాం

●విశాఖ జిల్లా టీడీపీ కార్యాలయంలో సమావేశమైన కూటమి నేతల స్పష్టం



విశాఖపట్నం (చైతన్యరథం): జీవీఎంసీకి జరగబోయే ఎన్నికలలో సమన్వయంతో పనిచేయడానికి టీడీపీ స్థానిక ఎన్నికల పరిశీలకులు ఎంఏ షరీఫ్ అధ్యక్షతన బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి నేతలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మనమందరం సమిష్టిగా పనిచేసి అత్యధిక స్థానాలు గెలుపొందించడానికి కృషి చేద్దామని నిర్ణయించుకున్నారు. జిల్లా అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్ మాట్లాడుతూ... శాసనసభ్యులు లేని నియోజకవర్గాలలో సమన్వయకర్తలను కలుపుకుని వెళ్లాలని సూచించారు. సమావేశంలో రాష్ట్ర మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు గణబాబు, పి.విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేష్ బాబు, శాసనమండలి సభ్యులు ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి, పెందుర్తి ఇంచార్జ్ గండి బాబ్జి, దక్షిణ నియోజకవర్గం ఇంచార్జ్ సీతం రాజు సుధాకర్, పీలా గోవింద సత్యనారాయణ, ఉడా చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్, బిజెపి అధ్యక్షులు పరశురామరాజు, విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరిక



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండలం, చాపరాయిబిన్నిడి పంచాయతీ పరిధిలోని మూలిగూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పత్తిక శంకుతలతో పాటు సీపీఎం, వైసీపీకి చెందిన 20 కుటుంబాలు బుధవారం నాడు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా కురుపాం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం కల్పిస్తూ, వారి అభివృద్ధికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బిడ్డిక పద్మావతి, మండల పార్టీ అధ్యక్షుడు అడ్డాకుల నరేష్, యూనిట్ ఇన్‌ఛార్జి బిడ్డిక కొండలరావు, ప్రసాద్, హితేష్ కుమార్, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ వైపు వైసీపీ కుటుంబాల అడుగులు

●నిమ్మాడలో 35 కుటుంబాల చేరిక

●చంద్రబాబు సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరిక

●పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి (చైతన్యరథం): రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వైసీపీకి చెందిన 35 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. కోటబొమ్మాళి మండలం మహాసభపేట పంచాయతీ పరిధిలోని బోరుమజ్జిపాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు నిమ్మాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తూ సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సమాన ప్రాధాన్యతనిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరిగాయని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు టీడీపీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. బోరుమజ్జిపాలెం గ్రామ అభివృద్ధికి కూడా కృషి చేస్తామని, త్వరలోనే మీ గ్రామానికి వస్తానని, గ్రామంలోని సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. గత పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను అధిగమిస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు. ప్రభుత్వ పాలనపై విశ్వాసంతోనే వైకాపాకు చెందిన కుటుంబాలు స్వచ్ఛందంగా టీడీపీలో చేరుతున్నాయని పేర్కొన్నారు. టెక్కలి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం కల్పిస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివర ప్రసాద్, వెలమల కామేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

●వీరభద్రపేటలో రూ.50 లక్షలతో బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి శంకుస్థాపన



శృంగవరపుకోట (చైతన్యరథం): గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పేర్కొన్నారు. ఎల్.కోట మండలం వీరభద్రపేట గ్రామంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ‘పల్లె పండుగ 3.0’ కార్యక్రమంలో భాగంగా సుమారు రూ. 50 లక్షల నిధులతో మంజూరైన నూతన బ్రిడ్జి నిర్మాణ పనులకు ఆమె స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రజల దశాబ్దాల కల అయిన బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రాధాన్యతా క్రమంలో చేపట్టి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే వర్షాకాలంలో గ్రామస్థులు, రైతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న రవాణా కష్టాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్పష్టం చేశారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, రహదారుల అనుసంధానానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, పంచాయతీ ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలి : ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ



వీరఘట్టం (చైతన్యరథం): స్థానిక ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని టీడీపీ పాలకొండ నియోజకవర్గ పరిశీలకులు ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ, అరకు పార్లమెంట్ పరిశీలకులు రత్నాకరరావు అన్నారు. వీరఘట్టం పట్టణంలో బుధవారం టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ప్రతి ఓటు కీలకంగా భావించాలని చెప్పారు. ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధించేలా కృషి చేయాలని కోరారు. కార్యకర్తలు క్రమశిక్షణతో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటరమణ, సాసుబిల్లి వెంకటరమణ, పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భోగాపురంకు ఎయిర్ బస్సులో వస్తున్న జగన్... ఇప్పుడేం చెబుతారు?



భోగాపురం (చైతన్యరథం): భోగాపురం ప్రాంతానికి కనీసం ఆర్టీసీ ఎర్రబస్సు కూడా రాదంటూ ఎగతాళిగా మాట్లాడిన వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి... ఇప్పుడు ప్రైవేట్ కార్యక్రమాల పేరుతో అదే ప్రాంతానికి ప్రత్యేక ఎయిర్‌బస్సులో దిగుతుండటం ఇది నారా చంద్రబాబు నాయుడు మార్క్ అభివృద్ధి అని విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు తీవ్రస్థాయిలో ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ.. “గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రను పూర్తిగా గాలికొదిలేశారు. పల్లెలకు సరైన రోడ్లు వేయలేదు, సామాన్యులకు ఎర్రబస్సు సౌకర్యం కూడా కల్పించలేదు. అప్పట్లో ఇక్కడికి ఎర్రబస్సు కూడా రాదంటూ వెటకారాలు మాట్లాడిన జగన్.. ఇప్పుడు విలాసవంతంగా ఎయిర్‌బస్సు లోనే వస్తున్నారని అన్నారు . ప్రైవేట్ పనుల కోసం వచ్చిన జగన్.. కళ్ళు తెరిచి చంద్రబాబునాయుడు చొరవతో ప్రారంభమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు ఉత్తరాంధ్రలో జరుగుతున్న అభివృద్ధిని కూడా చూడాలి” అని హితవు పలికారు. గతంలో చంద్రబాబు నాయుడు ఆలోచనతో మొదలైన భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టును వైకాపా ఐదేళ్లపాటు అటకెక్కించి తీవ్ర జాప్యం చేసిందని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రత్యేక చొరవతో విమానాశ్రయ పనులను పరుగులు పెట్టించారని గుర్తుచేశారు.

# బోరు నీళ్లలో ఫ్లోరైడ్... తాగితే కీళ్ల నొప్పులు... వాటర్ ట్యాంక్ ఎక్కి

## దళిత, గిరిజన మహిళల వినూత్న నిరసన



అనకాపల్లి (చైతన్యరథం): జిల్లా రోలుగుంట మండలం కే.నాయుడుపాలెం పంచాయతీ పరిధిలోని అంట్లపాలెం గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. ఫ్లోరైడ్ సమస్యతో అల్లాడిపోతున్న దళిత, గిరిజన మహిళలు తమకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలని డిమాండ్ చేస్తూ వాటర్ ట్యాంక్ ఎక్కి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ గోడును వెళ్లబోసుకున్నారు. అంట్లపాలెం గ్రామంలో సుమారు 200 కుటుంబాలు నివసిస్తుండగా, అందులో దాదాపు 40 ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ప్రత్యేక కాలనీలో 150 మంది జనాభాతో జీవిస్తున్నాయి. గ్రామంలోని భూగర్భ జలాలు ఫ్లోరైడ్ బారిన పడటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడు విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఉన్న ఒక్క మినీ ట్యాంకు నుంచి కూడా చుక్క నీరు రాని దుస్థితి నెలకొంది. కరెంటు ఉన్నప్పుడే ఆ ఫ్లోరైడ్ నీరైనా అందుతుందని, లేదంటే కూలి పనులు మానుకుని సుమారు రెండు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లి బిందెడు నీళ్లు తెచ్చుకోవాల్సి వస్తోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. కలుషిత నీటిని తాగడం వల్ల కీళ్ల నొప్పులు, ఇతర దీర్ఘకాలిక రోగాల బారిన పడుతున్నామని బాధితులు వాపోయారు.

గ్రామంలో తాగునీటి ఎద్దడిని తీర్చేందుకు మూడేళ్ల క్రితం రూ. 22 లక్షల నిధులతో 20,000 లీటర్ల సామర్థ్యం గల ప్రత్యేక ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకును నిర్మించారు. జానకిరాంపురం వద్ద ప్రవహించే వరాహ నది జలాలను ఈ ట్యాంకుకు అనుసంధానిస్తే తమ కాలనీకి శాశ్వతంగా శుద్ధి చేసిన తాగునీరు అందుతుందని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై అధికారులకు పలుమార్లు విన్నవించినా ఎవరూ పట్టించుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. విద్యుత్ లేని సమయంలో ప్రత్యామ్నాయంగా ప్రత్యేక బోరును ఏర్పాటు చేయాలని, నది జలాలను వెంటనే తమ కాలనీకి సరఫరా చేసి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే సొం రోషన్‌కుమార్ శ్రీకారం




జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): పట్టణంలో హెచ్ఎంఎం నిధులు రూ.19 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు బుధవారం చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ శంకుస్థాపన చేశారు. రూ. 7 కోట్లతో రహదారులు, రూ.7 కోట్లతో సెంట్రల్ డివైడర్, రూ.5 కోట్లతో పార్కులు అభివృద్ధి చేయనున్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్లో పురపాలక సంఘానికి వచ్చిన పది ఈ-ఆటోలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమక్షంలో పలువురు యువకులు తెదేపాలో చేరారు. ఆయన వెంట పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండారెడ్డి కిషోర్, సీనియర్ నాయకులు సంబూరు రామచంద్ర రాజు, చిట్టిబోయిన రామలింగేశ్వర రావు, పరిమి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# మోగిన స్థానిక ఎన్నికల నగారా... 28న కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు, నగరపంచాయతీలకు పోలింగ్... అమలులోకి ఎన్నికల కోడ్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల సమరం రానే వచ్చింది. స్థానిక సమరానికి సంబంధించిన పూర్తి ఎన్నికల షెడ్యూల్ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా విడుదల చేశారు. ఈ రోజు నుంచే ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై, డిసెంబరు 2వ తేదీ వరకు సుదీర్ఘంగా కొనసాగనుంది. 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 10 నగర పంచాయతీలతో పాటు ఎంపీటీసీ, జడ్పీటీసీ, మూడు విడతలుగా పంచాయతీ ఎన్నికలకు ముహూర్తం ఖరారైంది. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినట్లు ప్రకటించారు.

పురపాలక ఎన్నికల షెడ్యూల్ : రాష్ట్రంలోని 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 77 మున్సిపాల్టీలు, 10 నగర పంచాయతీలకు అక్టోబరు 28న పోలింగ్ నిర్వహించనున్నారు. నామినేషన్ల దాఖలుకు తుది గడువు: అక్టోబరు 18, నామినేషన్ల పరిశీలన: అక్టోబరు 19, నామినేషన్ల ఉపసంహరణ: అక్టోబరు 21, పోలింగ్ తేదీ: అక్టోబరు 28, ఫలితాలు: అక్టోబరు 30.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పరిషత్ పోరుకు సంబంధించి ఈ నెల 19వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. నవంబరు 3న పోలింగ్, 5న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఎన్నికల నోటిఫికేషన్: అక్టోబరు 19,నామినేషన్ల దాఖలుకు తుది గడువు: అక్టోబరు 23, నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు: అక్టోబరు 27, పోలింగ్ తేదీ: నవంబరు 3, ఫలితాల వెల్లడి: నవంబరు 5, మూడు విడతల్లో పంచాయతీల సమరం : గ్రామ పంచాయతీలకు 3 విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. నవంబరు 26, 29, డిసెంబరు 2వ తేదీల్లో పోలింగ్ నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు.

మొదటి విడత : నోటిఫికేషన్: నవంబరు 13, నామినేషన్ల దాఖలుకు తుది గడువు: నవంబరు 17, నామినేషన్ల ఉపసంహరణ గడువు: నవంబరు 21, పోలింగ్ తేదీ: నవంబరు 26

రెండో విడత : పోలింగ్ తేదీ: నవంబరు 29

మూడవ విడత : డిసెంబరు 2

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి స్వాగతం పలికిన కేంద్రమంత్రి పెమ్మసాని



విజయవాడ (చైతన్యరథం): జాతీయ స్థాయి సరస్ అజీవికా మేళా ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు విజయవాడకు విచ్చేసిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ విజయవాడ విమానాశ్రయంలో బుధవారం సాదర స్వాగతం పలికారు. అక్టోబర్ 15వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు నిర్వహించిన ఈ మేళాలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళా స్వయం సహాయక సంఘాలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో గుర్తింపు కల్పించబోతున్నారు. గ్రామీణ మహిళల నైపుణ్యాలు, సృజనాత్మకత, వ్యాపార సామర్థ్యాలను ప్రోత్సహించే లక్ష్యంతో సరస్ అజీవికా మేళాను నిర్వహిస్తున్నారు. ఈ మేళా ద్వారా వివిధ రాష్ట్రాల సంప్రదాయ ఉత్పత్తులు, హస్తకళలు, ఆహార పదార్థాలు, మహిళా సంఘాల విజయగాథలు ప్రజలకు పరిచయం కానున్నాయి. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పించడం, వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడటం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన సరస్ మేళాలో పాల్గొంటున్న మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహాన్ని అందించడంతో పాటు, గ్రామీణ మహిళా సాధికారత ప్రాధాన్యతను మరింతగా చాటనుంది.

# నగరంలో రూ.7.60 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**●నాణ్యతలో రాజీ లేదు.. నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలి : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**




రాజమహేంద్రవరం (చైతన్యరథం): నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. నగరంలో ఎటు చూసినా ప్రజలు కోరుకుంటున్న, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగా బుధవారం మొత్తం రూ. 7.60 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. కోటి లింగాల ఘాట్ సమీపంలోని 10 ఎంఎల్డి ప్లాంట్ వద్ద రూ. 1.30 కోట్లతో ఎస్కలేటర్ ఏర్పాటు, రూ.4 కోట్లతో యుటిలిటీ వాటర్ సప్లై ఏర్పాట్లకు సంబంధించిన పనులకు శంకుస్థాపన చేసినట్లు ఎమ్మెల్యే వాసు వివరించారు. అలాగే పుష్కరాల సందర్భంగా అవసరమైన విద్యుత్ పనుల్లో భాగంగా క్వారీ సెంటర్ వద్ద రూ.27 లక్షలతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. క్వారీ జంక్షన్ నుంచి శానిటోరియం, ఎయిర్‌పోర్ట్ రోడ్డు పరిధిలోనూ, జె ఎన్ రోడ్డు రామాలయం జంక్షన్ వద్ద కూడా పుష్కరాల విద్యుత్ పనులకు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రామాలయం జంక్షన్ వద్ద ఈ పనులకు రూ. 1.50 కోట్లతో శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. అదేవిధంగా నగరంలోని ఒకటో వార్డు బాబానగర్‌లో గత 15 సంవత్సరాలుగా రోడ్లు, డ్రైనేజీ సదుపాయాలు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే వాసు తెలిపారు.

**రెండు, మూడు నెలల్లో పూర్తి చేయడమే లక్ష్యం**

శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులన్నింటినీ రేపటి నుంచే ప్రారంభించి, వచ్చే రెండు మూడు నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. నగరంలో ప్రజలకు ఎక్కడ ఏ అవసరం ఉందో గుర్తిస్తూ, ఆయా ప్రాంతాల్లో అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను ఒక్కొక్కటిగా చేపడుతున్నామని వివరించారు. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కాంట్రాక్టర్లు తమకు కేటాయించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచిస్తున్నామని తెలిపారు. కూటమి నాయకులు కూడా ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేసుకుంటూ, పనుల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తయ్యేలా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

# రూ.16.50 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**●పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే ధ్యేయం:చీఫ్ విప్ జీవీ**



వినుకొండ (చైతన్యరథం): పట్టణం రోజురోజుకూ వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రణాళికాబద్ధంగా మౌలిక వసతులు కల్పిస్తూ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన ధ్యేయమని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. బుధవారం వినుకొండ పట్టణంలోని కొత్తపేట సచివాలయం వద్ద రూ.16.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి భూమిపూజ నిర్వహించారు.

**రూ.15 కోట్లతో సీసీ రోడ్లు**

వినుకొండ పురపాలక సంఘం మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డులలో హెచ్ఎంఎం నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. రూ. 1.50 కోట్లతో సెంట్రల్ లైటింగ్ మరియు డివైడర్ల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. పట్టణంలో మార్కాపురం రోడ్డు, నరసరావుపేట రోడ్డు మరియు కారంపూడి రోడ్ల డివైడర్లు నిర్మించి, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు నిధులు కేటాయించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... ప్రజలకు కనీస వసతుల కల్పనలో ఎక్కడా రాజీ పడబోమని, పట్టణంలో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు రహదారుల సౌందరీకరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పనులను నిర్ణీత సమయంలోగా గుణాత్మక ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో పట్టుబడిన డ్రగ్స్... 110 గ్రాముల స్వాధీనం

విజయవాడ (చైతన్యరథం): జిల్లాలో విచ్చలవిడిగా జరుగుతున్న డ్రగ్స్ విక్రయాలపై విజయవాడ పోలీసులు పంజా విసిరారు. డ్రగ్స్ రవాణా, విక్రయాలపై సమాచారం అందుకున్న విజయవాడ ఈగల్, జీఆర్పీ సిబ్బంది జాయింట్ ఆపరేషన్ నిర్వహించి డ్రగ్స్ రవాణా గుట్టును రట్టు చేశారు. ఈ క్రమంలో ఓ యువతి నుంచి 110 గ్రాముల మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకుని, ఆమెను అదుపులోకి తీసుకున్నారు.

## గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

**●మల్లాయపాలెంలో రూ.36 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**



గుడివాడ (చైతన్యరథం): గుడివాడ రూరల్ మండలం మల్లాయపాలెం గ్రామంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రూ.36 లక్షల వ్యయంతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం ఉదయం ప్రారంభించారు. నూతన భవనాన్ని ప్రారంభించిన అనంతరం క్లినిక్‌లో అందుబాటులో ఉండే వైద్య సదుపాయాలను పరిశీలించారు. అనంతరం గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణకు కృషి చేస్తున్న కార్మికులను ఎమ్మెల్యే రాము సన్మానించారు. గ్రామస్తులతో మాట్లాడి స్థానిక సమస్యలు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన వైద్యం, పరిశుభ్రమైన పరిసరాలు, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు చిన్నచిన్న ఆరోగ్య సమస్యల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తగ్గించేందుకు విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు ఉండటం వల్ల వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స పొందే అవకాశం ఉంటుందన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు, ఆరోగ్యం, పారిశుద్ధ్యం వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తామని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చేలా ఉండాలన్నదే తమ ఉద్దేశమని స్పష్టం చేశారు.

## ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు

**●మహిళలకు కుట్టు మిషన్లు, పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొండా ఉమా**



-విజయవాడ (చైతన్యరథం): సెంట్రల్ నియోజకవర్గంలో ఓల్డ్ 23వ డివిజన్, న్యూ 60వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 60వ డివిజన్ ఇన్‌చార్జ్, మాజీ కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మహిళలకు కుట్టు మిషన్లు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా గజ్జలకొండ గజలక్ష్మి, బచ్చు జయలక్ష్మి, కె.వరలక్ష్మికి కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. కుట్టు మిషన్ల ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందుతూ, తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలని, ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బాధితులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ షేక్ ఇస్మాయిల్‌కి రూ.45,160, నెప్పాలి వెంకట సాయి గణేష్‌కి రూ.92,415, దొంగ సరస్వతికి రూ.53,739 విలువైన చెక్కులను ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అందజేశారు. ముగ్గురు లబ్ధిదారులకు కలిపి మొత్తం రూ.1,91,314 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని, ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## శ్రీశైలం దేవస్థానానికి 4 టన్నుల కూరగాయల వితరణ

**●వాహనాన్ని ప్రారంభించిన పట్టాభిరామ్ దంపతులు**



విజయవాడ (చైతన్యరథం): శ్రీశైలంలోని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం అన్నప్రసాదం ట్రస్ట్‌కు విజయవాడకు చెందిన పల్చూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నాలుగు టన్నుల కూరగాయలను విరాళంగా పంపారు. ఈ కూరగాయలు తరలించే వాహనానికి స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, చందన దంపతులు బుధవారం ఉదయం కొబ్బరికాయ కొట్టి హారతి ఇచ్చి ప్రారంభించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి' పేదల ఆరోగ్య రక్షణా కవచం

**●94 మందికి రూ.39.63లక్షల సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం) : మెరుగైన వైద్యసేవలు, నాణ్యమైన శస్త్రచికిత్సలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడంలో కూటమి ప్రభుత్వం వేగంగా స్పందిస్తోందని, తమ ఆరోగ్య రక్షణ కోసం పేద, మధ్య తరగతి వర్గాలు అప్పులు పాలు కాకుండా అండగా నిలుస్తోందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నిజంగా పేద ప్రజల ఆరోగ్యాన్ని ఒక రక్షణ కవచంలా కాపాడుతోందన్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు ఆయన నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ.ఆర్.ఎం.ఎఫ్) నగదు చెక్కుల్ని పంపిణీ చేశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో టీడీపీ నేతలతో కలిసి మొత్తం 94 మందికి రూ.39,63,411లు విలువైన ఆర్థిక సాయాన్ని ప్రత్తిపాటి స్వయంగా అందచేశారు. అనంతరం ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడారు.

**కూటమి పాలనలో ప్రజారోగ్య వ్యవస్థ మెరుగుపడింది**

కూటమి ప్రభుత్వంలో ప్రజారోగ్య వ్యవస్థ మెరుగుపడిందని, మారుమూల గ్రామాలు, ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా నాణ్యమైన వైద్యసేవలు ప్రజలకు అందుతున్నాయని ప్రత్తిపాటి చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా వైద్య సామగ్రిని పంపిణీ చేస్తున్నారని, అటవీప్రాంతాల్లోని గ్రామాలకు కూడా మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యం ఏర్పాటుచేసి, సకాలంలో వారికి అన్నిరకాల సేవల్ని ప్రభుత్వం అందిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మేలైన వైద్యసేవలు అందుతున్నప్పటికీ, కొన్ని సందర్భాల్లో వారికి ఎదురయ్యే ప్రాణాంతక, దీర్ఘకాలిక వ్యాధులకు మరింత మెరుగైన వైద్యచికిత్సలు అవసరమవుతున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో ఆర్థిక సమస్యలతో బాధపడే పేద, మధ్య తరగతి ప్రజలు, అనారోగ్య సమస్యలతో ప్రాణాల మీదకు తెచ్చుకోకూడదన్న గొప్ప లక్ష్యంతోనే సీఎం చంద్రబాబు సీఎంసహాయ నిధి సాయాన్ని అందిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు.

## రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల (చైతన్యరథం): పిట్టలవానిపాలెం మండలం సంగుపాలెం కోడూరు గ్రామంలో సమగ్ర భూ రీ-సర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో, రైతులకు అత్యాధునిక భద్రతా ప్రమాణాలు మరియు అధికారిక రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు స్వయంగా రైతులకు కొత్త పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మరాజు మాట్లాడుతూ... భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, రైతుల భూములకు పూర్తి రక్షణ కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ రీ-సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. అత్యాధునిక సెక్యూరిటీ ఫీచర్లతో కూడిన ఈ నూతన పాస్ పుస్తకాల వల్ల రైతులకు ఎంతో భద్రత చేకూరుతుందని, భవిష్యత్తులో భూముల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని ఆయన స్పష్టం చేశారు.

## మహిళలకు స్వయం ఉపాధి కల్పించి అండగా నిలుస్తా : మంత్రి కొల్లు

**● సీవీడ్ తాయరీ శిక్షణా కేంద్రాన్ని అధికారులతో కలిసి పరిశీలిన**



మచిలీపట్నం (చైతన్యరథం): మహిళలు స్వయం ఉపాధి రంగంలో తమదైన గుర్తింపు తెచ్చుకునేందుకు ప్రభుత్వ పరంగా అండగా నిలుస్తానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మచిలీపట్నంలో డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీవీడ్ తయారీ శిక్షణా కేంద్రాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... సెర్ప్, డిపార్ట్మెంట్ అఫ్ ఫిషరీస్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం. గత సంవత్సరం రోజుల నుండి బాపట్లలో సీవీడ్ ఫార్మింగ్ ట్రైనింగ్స్ ఇచ్చారు. ఇప్పుడు ఇక్కడ కూడా ఏర్పాటు చేయాలనుకోవడం అభినందనీయం. పచ్చి సీవీడ్ రూ.30, 10శాతం కంటే తక్కువ మాయిశ్చచర్ ఉండే ఎండు సీవీడ్ రూ.160, వరకు అమ్ముకునే అవకాశం ఉంటుంది. ఫార్ములేషన్ చేసుకుంటే రూ.750 నుంచి రూ.2,500 వరకు మార్కెట్ ఉంటుంది. మొదటి నుండి చెబుతున్నాం. ప్రతి ఉత్పత్తిలో కూడా వేల్యూ యాడెడ్ పరిశ్రమలు రావాలి. అలా వస్తే.. ప్రతి రంగంలోనూ అద్భుతమైన అవకాశాలు లభిస్తాయి. ప్రపంచ మార్కెట్లో సీ వీడ్‌కు చాలా డిమాండ్ ఉంది. ఒక్క ఉత్పత్తి నుండి అనేక ఉప ఉత్పత్తులు వస్తాయి. ప్రపంచ వ్యాప్తంగా సైంటిస్టులు కూడా సీవీడ్ భవిష్యత్ ఆదాయ వనరుగా గుర్తించారు. ప్రస్తుతం ఒక యూనిట్ ఏర్పాటు చేసుకుంటే తర్వాత బ్యాంకుల సహకారంతో రుణం తెచ్చుకుని మరింత పెద్ద యూనిట్లు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

**మహిళలు సాధించలేనిది ఏదీ లేదు**

రాష్ట్రంలో మొట్టమొదటి సీవీడ్ తయారీ కేంద్రాన్ని మన మచిలీపట్నంలో ఏర్పాటు చేసేలా ముఖ్యమంత్రితో మాట్లాడి ఒప్పిస్తానని హామీ ఇచ్చారు. డ్వాక్రా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులన్నీ ప్రపంచ వ్యాప్తంగా మార్కెట్ చేసేందుకు ప్రభుత్వం సహకరిస్తోంది. అదే సమయంలో మన ప్రాంతంలో ఫిషింగ్ ఎక్కువ జరుగుతోంది. కానీ వాటి కంటే ఎండు చేపలు, ఉప్పు చేపలకు ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ డిమాండ్ ఉంది. ఆ డిమాండ్‌ను అందుకోవాలంటే సరైన రీతిలో ప్యాక్ చేసి పంపిస్తే మంచి రేట్ వస్తుంది. రీసెర్చ్, మార్కెటింగ్ సహా అన్ని రకాల సహకారాలు అందించే బాధ్యత తీసుకుంటానని మంత్రి కొల్లు హామీ ఇచ్చారు.

## కొవ్వూరులో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై దేవినేని ఉమా ప్రత్యేక సమీక్ష



కొవ్వూరు (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై కొవ్వూరులో టీడీపీ ముఖ్య నాయకులతో దేవినేని ఉమామహేశ్వరరావు సమావేశం నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కొవ్వూరు నియోజకవర్గానికి చెందిన పార్టీ ముఖ్య నాయకులతో దేవినేని ఉమా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎన్నికల సన్నద్ధత, పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యాచరణ, నాయకుల మధ్య సమన్వయం, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామ, మండల, పట్టణ స్థాయిల్లో పార్టీ నాయకులు అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రజలతో నిరంతరం మమేకమవుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడం వంటి అంశాలపై సమాలోచనలు జరిపారు. అలాగే, నాయకులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పార్టీ నిర్దేశించిన కార్యాచరణను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, ఎన్నికలకు ముందుగానే అవసరమైన ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సమావేశంలో చర్చించారు.

# ఓటమి భయంతోనే రిజర్వేషన్లపై విమర్శలు

## వైసీపీ నేతలపై విరుచుకు పడిన మంత్రి నారాయణ



నెల్లూరు (చైతన్యరథం): మున్సిపల్ ఎన్నికల ప్రక్రియపై వైఎస్సార్‌సీపీ నేతలు చేస్తున్న అర్థం పర్థం లేని ఆరోపణలపై రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వార్డుల విభజన, రిజర్వేషన్లు ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా పూర్తి చట్టప్రకారం, పారదర్శకంగా చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్లాలని కలెక్టర్‌కు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని ఆయన స్పష్టం చేశారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ బీసీ కోటాలో పోటీ చేయాలనుకున్నంత మాత్రాన రిజర్వేషన్లు మార్చలేదని, రోస్టర్ ప్రకారమే మేయర్ స్థానం ఓసీ జనరల్‌గా ఖరారైందని తెలిపారు. తన నియోజకవర్గంలోనూ పలు డివిజన్ రిజర్వేషన్లు మారినా తాము జోక్యం చేసుకోలేదని, ఓటమి భయంతోనే వైసీపీ ఉనికి కోసం ఆరాటపడుతోందని ధ్వజమెత్తిన మంత్రి, కేవలం టీవీలలో లైవ్‌లు మరియు పేపర్లలో ఉండాలనే ఉద్దేశంతోనే ఆ పార్టీ నాయకులు నిరాధార విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రశాంత వాతావరణంలో, పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలో నిష్పక్షపాతంగా జరిగే ఈ ఎన్నికల్లో ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొని మంచి చేసే వారికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు.



# సీసీ రోడ్లకు శంకుస్థాపన

దర్శి (చైతన్యరథం): పట్టణంలో కురుచేడు రోడ్‌లోని ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద దర్శి పురపాలక సంఘం పరిధిలో హైబ్రిడ్ యాన్యుట్ మోడల్ పథకం ద్వారా దర్శి మున్సిపాలిటీలోని 2, 6, 7, 8, 12, 15, 19, 20 వార్డులలో సీసీ రోడ్లకు అంచనా విలువ రూ. 12 కోట్ల రూపాయలతో దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగమయ్యణి-సుబ్బారావు, దర్శి మున్సిపల్ కమిషనర్ కె అర్జున్ రావు, స్థానిక నాయకులు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల, టౌన్ టీడీపీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, పుల్లలచెరువు సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ తలారి కోటయ్య, క్లస్టర్ నారపుశెట్టి మధు, నీటి సంఘం డిసి అధ్యక్షులు వెలిగొండారెడ్డి, కౌన్సిలర్లు నక్కా రంగా - చంద్ర, వీసీ రెడ్డి, కనకం మల్లేశ్వరి, శ్రీనివాసులు, ఉగ్గు పవన్, జూపల్లి కోటేశ్వరరావు, యాదగిరి వాసు, కర్ల శ్రీను, పటాన్ సుభాని, బుజ్జి, నియోజకవర్గంలోని వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు, కూటమి శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.



## కుట్టుమిషన్ల పంపిణీ

కనిగిరి (చైతన్యరథం): దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజనలో ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ తీసుకున్న వారికి జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో చేపట్టిన ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొన్నారు. శిక్షణ పొందిన 54 మందికి ఉచితంగా మిషన్లు పంపిణీ చేశారు. జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ఇందిరాదేవి, కరెస్పాండెంట్ మువ్వా రంగనాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సుగవాసితో మల్లెల శ్రీవాణి భేటీ

## పరస్పరం అభినందన సత్కారాలు

రాయచోటి(చైతన్యరథం): పట్టణంలోని గాలివీడు రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబుని రాజంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లెల శ్రీవాణి, టీడీపీ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబుని శాలువాతో సత్కరించి తమ అభిమానాన్ని, గౌరవాన్ని చాటుకున్నారు. నాయకుల మధ్య సాగిన ఈ ఆత్మీయ కలయిక తెలుగుదేశం పార్టీ కుటుంబంలోని పరస్పర గౌరవానికి, స్నేహసంబంధాలకు, ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. రాజకీయాల్లో పదవులు, హోదాలు మారవచ్చు.. కానీ నాయకుల మధ్య ఉండే ఆత్మీయత, అనుబంధం, పరస్పర గౌరవం ఎప్పటికీ ప్రత్యేకమే. పార్టీ బలోపేతానికి నాయకుల మధ్య సత్సంబంధాలు, సమన్వయం, ఐకమత్యం ఎంతో కీలకమని ప్రసాద్‌బాబు పేర్కొన్నారు.



# పేదలపాలిట పెన్నిధి సీఎం సహాయనిధి

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పంపిణీ

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): ఎమ్మెల్యే కార్యాలయంలో 38 మందికి రూ.33.50 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో రూ.7కోట్ల 22లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన పేద వారికి ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవనిలా మారిందన్నారు. ఇంత భారీ ఎత్తున సాయం మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రుణపడివున్నామన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజలందరి తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు. కోట్లాది రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఇవ్వడం చరిత్రలో ఇదే ప్రథమం అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నా పేదలను ఆదుకునే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజీపడటం లేదన్నారు. పేద ప్రజలు వైద్యసేవలు పొందే ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ లు, కో క్లస్టర్ ఇంచార్జ్ లు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవిజయ చాముండేశ్వరి దేవి ఉత్సవాలకు ఆహ్వానం

రాయచోటి (చైతన్యరథం): పట్టణంలోని పాత రాయచోటిలో, పవిత్ర మాండవ్య నది ఒడ్డున వెలసిన శ్రీవిజయ చాముండేశ్వరి దేవి (తోపు గంగమ్మ) అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబుమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టణంలోని గాలివీడు రోడ్డులో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రసాద్ బాబు గారికి ఆహ్వాన పత్రికను అందజేసి, అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలకు విచ్చేసి వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు.



# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సవిత



పెనుకొండ (చైతన్యరథం): పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అర్హులకు ఆర్థిక సహాయం అందిస్తోందని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత తెలిపారు. పెనుకొండలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా 70 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 31,43,227 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ పెనుకొండ నియోజకవర్గ పరిధిలో గత 28 నెలల్లో 1,461 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మొత్తం రూ. 15 కోట్ల 75 లక్షల ఆర్థిక సహాయం అందించినట్లు వెల్లడించారు. అర్హత కలిగిన పేదలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్వరలో అర్హులైన వారికి పెన్షన్లు, గృహ వసతి కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. పేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవడంతో పాటు, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి సవిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# పెనుకొండ క్యాంపు కార్యాలయంలో బీసీ నాయకులతో మంత్రి సవిత సమీక్ష

పెనుకొండ (చైతన్యరథం): క్యాంపు కార్యాలయంలో మంత్రి సవిత బీసీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలు, ఎన్నికలకు సంబంధించిన సన్నాహాలు, బీసీ నాయకుల పాత్ర, ప్రజా సమస్యలు, తదితర అంశాలపై చర్చించారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో అనుసరించాల్సిన కార్యాచరణపై నాయకులతో సమీక్షించినట్లు తెలిపారు.

# వైఎస్ కుటుంబంతో ఒరిగిందేమీ లేదు

## టీడీపీ ఇన్చార్జి బీటెక్ రవి విమర్శ

పులివెందుల (చైతన్యరథం): వైఎస్ కుటుంబానికి 1978 నుంచి ముఖ్యమంత్రులుగా, జెడ్పీటీసీలుగా ఎన్నిసార్లు అవకాశాలు ఇచ్చినా పులివెందులకు ఏమీ చేయలేదని, ఇప్పుడు సిగ్గులేకుండా మళ్లీ చివరి అవకాశం అని అడగడం ఏంటని బీటెక్ రవి ప్రశ్నించారు. పదవులు అనుభవించిన వారంతా కేవలం దమ్మీలుగా మిగిలిపోయారని, గత ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా మున్సిపాలిటీ పనుల్లో ఏడు శాతం కమిషన్లు తీసుకుంటూ ఇష్టానుసారంగా వ్యవహరించారని మండిపడ్డారు.



# అభివృద్ధి పనులకు బ్రేకులు పడనివ్వం

## ఎమ్మెల్యే దగ్గుబాటి, ఎమ్మెల్సీ దళవాయి వెల్లడి



అనంతపురం (చైతన్యరథం): అర్బన్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు బ్రేక్ పడనివ్వమని, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. 12ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఒకేసారి, ఒకే చోట భూమి పూజ చేశారు. బుధవారం ఉదయం నగరంలోని పీటీసీ వద్ద 6.30కోట్ల రూపాయల పనులకు ఆయన ఎమ్మెల్సీ దళవాయి రమాదేవితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ తోపాటు వివిధ శాఖల అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. పనుల ప్రారంభం అనంతరం.. ఆయన పీటీసీ మైదానాన్ని చుట్ట ప్రక్కల ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ నగరంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. ఏ కారణం చేత కూడా వీటికి ఆటంకం కల్గించే పరిస్థితి లేకుండా చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక.. నగరంలో ఎన్నో ఏళ్ల నాటి సమస్యలకు పరిష్కారం చూపించామన్నారు. పీటీసీ మైదానం వద్ద రోడ్డు సుమారు 20ఏళ్ల క్రితం వేశారని.. ఇప్పుడు అలాంటి చోట రాంనగర్ ఫ్లైఓవర్ వరకు నూతన రోడ్డు వేస్తున్నట్లు చెప్పారు. రెండేళ్లలోనే 1300కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసినట్టు వివరించారు. 300కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు ఇతర మౌలిక వసతులు కల్పించామన్నారు. ఏడు కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ సాయం చేశామన్నారు. అలాగే నగరానికి పెద్ద సమస్యగా ఉన్న దంపింగ్ యార్డ్ లో 3లక్షల టన్నుల చెత్తను తొలగిస్తున్నామన్నారు. ఇప్పటికే 75శాతం పనులు పూర్తయ్యాయని.. మరో రెండు నెలల్లో చెత్తను పూర్తిగా తొలగిస్తామన్నారు. ఆ తర్వాత ఇక్కడ 17కోట్లతో ఫ్రెష్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ను ఏర్పాటు చేయబోతున్నట్టు చెప్పారు. మిగిలిన స్థలంలో అందమైన పార్కు ఉండేలా చూస్తామన్నారు.



# మహిళల ఆత్మగౌరవం, భద్రతకు ప్రాధాన్యత

## నగరంలో పింక్ టాయిలెట్స్ నిర్మాణానికి ఎమ్మెల్యే దగ్గుపాటి భూమిపూజ

అనంతపురం (చైతన్యరథం): మహిళల ఆత్మగౌరవం, భద్రతే కూటమి ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యత అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి అన్నారు. నగరంలో ఎప్పటి నుంచి ఏర్పాటు చేయాలనుకుంటున్న పింక్ టాయిలెట్స్‌కు భూమి పూజ జరిగింది. నగరంలోని టవర్ క్లాక్ సమీపంలోని ప్రెస్ క్లబ్ ఎదురుగా ఫ్లైఓవర్ కింద ఈ టాయిలెట్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అనంతపురం, హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(అహుడా) ఆధ్వర్యంలో రూ.30లక్షలతో వీటిని నిర్మించనున్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి వీటికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో పాటు అహుడా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ నగరానికి వచ్చే మహిళలు, విద్యార్థినులు, ఉద్యోగినులు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యను తీర్చడమే ఈ పింక్ టాయిలెట్స్ ముఖ్య ఉద్దేశమన్నారు. బహిరంగ ప్రదేశాలలో మహిళలు ఇబ్బంది పడకుండా, వారి ఆత్మగౌరవాన్ని, వ్యక్తిగత గోప్యతను కాపాడేలా వీటిని నిర్మిస్తున్నామన్నారు. ఇవి కేవలం సాధారణ శౌచాలయాలు మాత్రమే కావని.. మహిళలకు అవసరమైన ఆధునిక సదుపాయాలు, నిరంతర నీటి సరఫరా, మెరుగైన లైటింగ్ వ్యవస్థతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. మహిళల రాకపోకలు ఎక్కువగా ఉండే కీలకమైన రద్దీ ప్రాంతాలను గుర్తించి స్వచ్ఛభారత్ ద్వారా ప్రదేశాలలో టాయిలెట్స్‌ను నిర్మిస్తున్నట్టు తెలిపారు. మరోవైపు అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్ మాట్లాడుతూ ఇప్పటికే అహుడాలో అనేక మార్పులు తీసుకొచ్చామన్నారు. అలాగే ఆ సంస్థ ద్వారా ఎన్నో విభిన్న కార్యక్రమాలు చేస్తున్నట్టు చెప్పారు. గతంలో టాయిలెట్స్ లేక మహిళలు పడే ఇబ్బంది గురించి తమ దృష్టికి వచ్చిందని.. అందుకే ఇప్పుడు వీటిని నిర్మిస్తున్నట్టు చెప్పారు. మహిళలు ఎక్కడా ఇబ్బంది పడకుండా, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉపయోగించుకునేలా ఈ పింక్ టాయిలెట్స్‌ను నిర్మిస్తున్నామన్నారు. మహిళల భద్రత మాకు అత్యంత ముఖ్యమన్నారు.

అందుకే ఇక్కడ నిరంతర రక్షణ, పూర్తి పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక మహిళా సిబ్బందిని నియమిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహకారంతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా మారుస్తున్నారని టీసీ వరుణ్ తెలిపారు.

# ఘనంగా ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది వేడుకలు

## హ్యూస్టన్‌లో ఏయూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం







**హ్యూస్టన్, టెక్సాస్:** ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది వేడుకలను పురస్కరించుకుని అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం హ్యూస్టన్ నగరంలో 'ఏయూ పూర్వ విద్యార్థుల సమ్మేళనం' అత్యంత వైభవంగా జరిగింది. 'ఆంధ్రా యూనివర్సిటీ అలూమ్ని అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు శతాబ్ది వేడుకల్లో ఇది మొదటిది. అమెరికా నలుమూలల నుంచి దాదాపు 200 మందికి పైగా ఏయూ పూర్వ విద్యార్థులు హాజరై పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. శాయి రాచకొండ, డాక్టర్ రవీంద్రనాథ్ దుగ్గిరాల, డాక్టర్ ఫణీంద్ర కొండాపి నాయకత్వంలో ఈ కార్యక్రమం విజయవంతమైంది.

**విశిష్ట అతిథుల సమక్షంలో వేడుకలు**

ఈ వేడుకలకు విశాఖపట్నం నుంచి ఆంధ్రా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్ ప్రత్యేకంగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. హ్యూస్టన్‌లోని భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయ కాన్సుల్, హెడ్ ఆఫ్ ఛాన్సరీ ప్రశాంత్ కుమార్ సోనా కూడా ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆర్య యూనివర్సిటీ వ్యవస్థాపకుడు ఆనంద్ కూచిభొట్ల, యూనివర్సిటీ ఆఫ్ నార్త్ కరోలినా విల్మింగ్టన్ వీసీ డాక్టర్ అశ్విని వోలేటి ముఖ్య ప్రసంగాలు చేశారు. భారతీయ జ్ఞాన వ్యవస్థ (IKS) నార్త్ సౌత్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ రత్నం చిత్తూరు మాట్లాడుతూ ఏయూ పాఠ్యాంశాల్లో 'భారతీయ జ్ఞాన వ్యవస్థ' కోర్సులను ప్రవేశపెట్టాల్సిన అవసరాన్ని వివరించారు. టెక్సాస్ A&M యూనివర్సిటీ ఫార్మసీ విభాగాధిపతి డాక్టర్ మన్సూర్ ఖాన్... మూలికా/ఔషధ శాస్త్రాలకు, పరిశ్రమలకు మధ్య అంతరాన్ని తగ్గించే మార్గాలపై ప్రసంగించారు.

**విశిష్ట పూర్వ విద్యార్థులకు సత్కారం**

లా, ఇంజనీరింగ్, ఫార్మసీ, ఆర్ట్స్, సైన్స్, మెడిసిన్ తదితర విభిన్న రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 1962లో లా పట్టా పొందిన జగన్నాథ్ తాటి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉత్తర అమెరికా వ్యాప్తంగా తమ తమ రంగాల్లో విశేష సేవలు అందించి, సమాజంపై సానుకూల ప్రభావం చూపిన పలువురు పూర్వ విద్యార్థులను 'విశిష్ట పూర్వ విద్యార్థులు'గా ఘనంగా సత్కరించారు.

**శతాబ్ది స్మారక సంచిక ఆవిష్కరణ**

ఈ సందర్భంగా ఏయూ వీసీ ప్రొఫెసర్ రాజశేఖర్, అంతర్జాతీయ వ్యవహారాల డీన్ డాక్టర్ ఎస్.పాల్ డౌగ్లస్ కలిసి 'శతాబ్ది ప్రత్యేక స్మారక సంచిక'ను ఆవిష్కరించారు. ఇందులో ఆంధ్రా యూనివర్సిటీ ఘన చరిత్ర, క్యాంపస్ మధుర జ్ఞాపకాలు, పూర్వ విద్యార్థుల విజయాలను పొందుపరిచారు.

**యూనివర్సిటీ అభివృద్ధికి బ్లూ ప్రింట్**

వీసీ రాజశేఖర్ ఏయూ ప్రస్తుత పరిస్థితి, సవాళ్లు, సాధిస్తున్న ప్రగతిపై స్పష్టమైన సమీక్ష అందించారు. సెక్షన్ 8 కింద ఒక సమగ్ర పూర్వ విద్యార్థుల సంస్థను ఏర్పాటు చేసే ప్రణాళికలను వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), నూతన ఆవిష్కరణలు, నిధుల సమీకరణ, పూర్వ విద్యార్థుల భాగస్వామ్యంతో ఏయూ భవిష్యత్తును ఎలా బలోపేతం చేయవచ్చో చర్చించేందుకు నిర్వహించిన వర్క్‌షాప్‌లో పలు ఆచరణాత్మక సూచనలను స్వీకరించారు.

రోజంతా జరిగిన ఈ కార్యక్రమం అమెరికాలో నివసిస్తున్న గాయని మణి శాస్త్రి సంగీత ప్రదర్శన, విందుతో ముగిసింది. ఆమె గానం పూర్వ విద్యార్థులను సంగీతం, క్యాంపస్ జ్ఞాపకాలతో మళ్లీ అనుసంధానించింది. గతాన్ని గర్వంగా స్మరించుకుంటూనే విశ్వవిద్యాలయం తదుపరి శతాబ్దంలో రానున్న అవకాశాలు, బాధ్యతలపై దృష్టి సారించిన వేడుకగా ఈ కార్యక్రమం నిలిచింది.









# న్యూయార్క్‌లో బతుకమ్మ సంబరాలు



**న్యూయార్క్:** తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (TTA) న్యూయార్క్ చాప్టర్ ఆధ్వ ర్యంలో బతుకమ్మ వేడుకలు జరిగాయి. 600 మందికి పైగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. 60కి పైగా పూల బతుకమ్మలను పేర్చి ప్రదర్శించారు. కొందరు మహిళలు కూరగాయలతో శాకంబరీ మాత రూపాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. రఘురామ పన్నాల, భారతి దంపతులు ఈ అలంకరణను ప్రత్యేకంగా రూపొందించారు. 360 డిగ్రీలు తిరిగే 12 అడుగుల భారీ బతుకమ్మ ఆకర్షించింది. టీటీఏ న్యూయార్క్ రీజినల్ వైస్ ప్రెసిడెంట్ జయప్రకాష్ ఎంజపురి దీనికి రూపకల్పన చేయగా బృందమంతా అసాధారణ అంకితభావం, టీమ్‌వర్క్‌తో పూల అలంకరణ పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి TLCA, NYTTA సంస్థలు భాగస్వామ్యాన్ని అందించాయి. అందమైన బతుకమ్మలను తయారు చేసిన మహిళలకు డైమండ్ స్టడ్స్, గోల్డ్ కాయిన్స్, సిల్వర్ కాయిన్స్ బహుమతులుగా అందజేశారు. వీటిని స్పాన్సర్ చేసిన దాతలకు, కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ టీటీఏ న్యూయార్క్ చాప్టర్ కృతజ్ఞతలు తెలిపింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విదేశాల్లో పరిరక్షించడంలో నిరంతరం స్ఫూర్తినిస్తూ మద్దతునిస్తున్న టీటీఏ వ్యవస్థాపకుడు డాక్టర్ పైళ్ల మల్లారెడ్డికి నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





# విద్యా సామగ్రి పంపిణీ

**హ్యారీస్‌బర్గ్ (అమెరికా):** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్-అట్లాంటిక్ చాప్టర్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగ్‌లు, ఇతర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఇందులో భాగంగా హ్యారీస్‌బర్గ్ ప్రాంతంలోని 'డౌన్ స్కూల్' విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందజేశారు. నూతన విద్యా సంవత్సరాన్ని (అకడమిక్ ఇయర్) విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా, ధైర్యంగా ప్రారంభించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు నిర్వాహకులు తెలిపారు. తానా ఈవీపీ శ్రీనివాస్ లావు, కమ్యూనిటీ సర్వీస్ కో-ఆర్డినేటర్ సాయి బొల్లినేని, తానా బెనిఫిట్స్ కో-ఆర్డినేటర్ వెంకట్ సింగు, తానా మిడ్-అట్లాంటిక్ రీజినల్ రిప్రజెంటేటివ్ ఫణి కంటేటి పూర్తి సహకారం అందించారు. కార్యక్రమం విజయవంతానికి తోడ్పడిన వాలంటీర్లకు, స్పాన్సర్లకు, షిన్‌టెక్ ఇంక్, బ్రైట్ రేట్ మోర్ట్‌గేజ్ ఎల్ఎల్‌సీ నిర్వాహకులకు తానా మిడ్-అట్లాంటిక్ టీమ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది.

# శ్రద్ధాసక్తులతో వాల్మీకి రామాయణం పారాయణ

**యూఎస్ఏ:** జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ యూఎస్ఏ, అష్టలక్ష్మి టెంపుల్ ఆధ్వర్యంలో త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్ స్వామీజీ ఆశీస్సులతో శ్రీమద్ వాల్మీకి రామాయణం పారాయణ ఘనంగా జరుగుతోంది. ప్రతిరోజూ ఉదయం 6 నుంచి 8 గంటల వరకు భక్తులు శ్రద్ధాసక్తులతో పారాయణ చేస్తున్నారు. మొత్తం 29 రోజులు 7 కాండలు 24వేల శ్లోకాల పారాయణ వుంటుంది. ఇందులో పాల్గొని శ్రీరాముడి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరుతున్నారు. దేవీ శరన్నవరాత్రి పుణ్యకాలంలో సీతా చరిత్ర పఠనం ద్వారా జగన్మాత అయిన సీతామహాలక్ష్మిని ప్రసన్నం చేసుకునే శుభ సమయం కూడా. ఈ పవిత్ర కార్యక్రమానికి విరాళాలు ఇవ్వాలనుకునే వారికి ఒక రోజుకి 51 డాలర్లు, ఒక కాండ కోసం 251 డాలర్లు, మొత్తం 29 రోజులకు 1,116 డాలర్లుగా నిర్ణయించారు. ఏదైనా కారణంతో ప్రత్యక్షంగా పారాయణానికి హాజరు కాలేకపోతే https://www.youtube.com/live/MAYkXRb-tKY?isRI68Fpxyi6AIxIJdv] లింక్ ద్వారా ప్రత్యక్ష ప్రసారంలో చూడొచ్చు.

# హిందూ సంస్కృతికి అరుదైన గౌరవం

**అక్టోబరును 'హిందూ హెరిటేజ్ మంత్'గా ప్రకటించిన లాథ్రోప్ నగర కౌన్సిల్**




**లాథ్రోప్ (అమెరికా):** లాథ్రోప్ నగర కౌన్సిల్ అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. 'అక్టోబరు 2026'ను 'హిందూ హెరిటేజ్ మంత్'గా ప్రకటించింది. సభ్యులంతా సమావేశమై ఈ నిర్ణయానికి ఆమోదం తెలిపారు. హిందూ హెరిటేజ్ మంత్ అంటే హిందూ సమాజం యొక్క గొప్ప చరిత్ర, సంప్రదాయాలు, సంస్కృతి, విశేష కృషిని గుర్తించి వేడుకగా జరుపుకునే కార్యక్రమం లాంటిది. ఇలా నిర్ణయం తీసుకోవడంపై లాథ్రోప్ నగరంలోని హిందువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలా కీలక నిర్ణయం తీసుకోవడం వెనుక సిలికానాంధ్ర వ్యవస్థాపకులు కూచిభొట్ల ఆనంద్ పాత్ర చాలా వుంది. ఈ నిర్ణయం వెలువడడానికి చేసిన ప్రయత్నంలో పాల్పంచుకున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

# తమిళనాడులో చేతి సైగల రాజకీయం



తమిళనాడులో ఇప్పుడు ఓ చేతి సైగ (హ్యాండ్ జెస్చర్) హాట్ టాపిక్‌గా మారింది. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ముందుగా దానిని ప్రారంభించగా.. ప్రస్తుతం సీఎం విజయ్ ఆ జెస్చర్‌ను వైరల్ చేశారు. ఇప్పుడు ఆ జెస్చరే టీవీకేపై విమర్శలు గుప్పించడానికి ప్రతిపక్ష డీఎంకేకు ఆయుధంగా మారింది. ఈ చేతి సంజ్ఞకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏడాది మార్చిలో స్టాలిన్ చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయం నుంచి బయటకు వచ్చి కారు ఎక్కుతుండగా.. మీడియా ప్రతినిధులు ఆయనను ఆపారు. సీట్ల పంపకాల విషయం ఎంతవరకు వచ్చిందని ఆయనను అడిగారు. ఇందుకు స్టాలిన్ బదులిస్తూ సీట్ల పంపకాల విషయం అయిపోయిందని చేతితో ఒక సైగ చేశారు. తర్వాత అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అత్యధిక స్థానాలు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రి అయ్యారు. జూన్‌లో అసెంబ్లీ సమావేశం జరుగుతుండగా.. డీఎంకేపై సీఎం విమర్శలు చేశారు. తర్వాత డీఎంకే నేతలు వాకౌట్ చేశారు. ఒక చేతి సైగ చేయడానికి తనకు అనుమతి ఇవ్వాలని స్పీకర్ జేసీడీ ప్రభాకర్‌ను విజయ్ కోరారు. తర్వాత ఆయన స్టాలిన్ తరహాలో ఒక సైగ చేశారు. దాంతో ఆ జెస్చర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే, అది స్టాలిన్‌కు రిప్లై ఇవ్వడానికి కాదని, సరదా కోసం విజయ్ చేసిన సైగ అని టీవీకే పేర్కొంది. అంతకుముందు స్టాలిన్ ఆ సైగ చేసినపుడు అన్నా డీఎంకే ఆయనను విమర్శించింది. విజయ్ కూడా అలాంటి సైగ చేయడంతో డీఎంకే ఆయనను విమర్శించింది. విజయ్ సైగపై టీవీకే తీవ్రంగా విమర్శించింది. ఆరెస్సెస్ కార్యకర్తలు భగవ ధ్వజానికి చేసే ప్రణామంతో విజయ్ సైగను పోలుస్తూ డీఎంకే నేతలు విమర్శలు చేశారు. తాజాగా బుధవారం ఒక పోస్టర్‌ను డీఎంకే విడుదల చేసింది. అందులో ఒక ఆరెస్సెస్ కార్యకర్త ధ్వజప్రమాణం చేస్తున్న బొమ్మ ఉండగా.. పక్కనే విజయ్ సైగ చేస్తున్నట్లు మరో బొమ్మ ఉంది. అంతేకాకుండా ఆరెస్సెస్‌కు విజయ్ దత్తపుత్రుడు అని, బీజేపీకి టీవీకే బీ టీంగా మారిందని విమర్శలు చేసింది. మరోవైపు టీవీకే నేతలు, అభిమానులు విజయ్ సైగను అదేపనిగా చేస్తున్నారు. పలు పార్టీ ఈవెంట్లలో అదొక ఫ్యాషన్‌గా మారింది. ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీలో విద్యార్థులు విజయ్ సైగ చేస్తున్న వీడియోను టీవీకే మంత్రి ఇటీవలే పోస్టు చేశారు.



# నేవీ అధికారి రాజ్‌పుత్ హంతకులకు మరణశిక్ష

## మీరట్ బ్లూ డ్రమ్ కేసులో కీలక పరిణామం

మీరట్‌లో జరిగిన బ్లూ డ్రమ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. గతేడాది మర్చంట్ నేవీ అధికారి సౌరభ్ రాజ్‌పుత్ హత్య కేసులో భార్య ముస్కాన్ రస్తోగి, ఆమె ప్రియుడు సాహిల్ శుక్లాకు జిల్లా కోర్టు మరణశిక్ష విధించింది. 126 విచారణలు, 22 మంది సాక్షుల వాంగ్మూలాల తర్వాత జిల్లా జడ్జి అరవింద్ కుమార్ మిశ్రా ఈ సంచలన తీర్పు ఇచ్చారు. రస్తోగి, ఆమె ప్రియుడు శుక్లా.. రాజ్‌పుత్‌ను హత్య చేయడానికి కుట్ర పన్ని, అతని శరీర భాగాలను కాంక్రీటు, ఇసుక ఉపయోగించి ఒక నీలిరంగు డ్రమ్‌లో దాచిపెట్టారని విచారణలో రుజువైనట్లు న్యాయమూర్తి పేర్కొన్నారు . ఇలాంటి నేరాలు సమాజంలో తీవ్ర భయాన్ని సృష్టిస్తాయని వ్యాఖ్యానించారు. సౌరభ్ రాజ్‌పుత్ చాలా మంచి వ్యక్తి అని, దోషులకు మరణశిక్ష విధిస్తే తాము నిరసన తెలపబోమని ముస్కాన్ రస్తోగి తల్లిదండ్రులు కోర్టుకు తెలిపారు. ముస్కాన్ రస్తోగిని కలిసేందుకు ఆమె కుటుంబ సభ్యులు ఎప్పుడూ జైలుకు వెళ్లలేదు. పోలీసుల నివేదిక ప్రకారం.. 2025 మార్చి 3న ముస్కాన్ రస్తోగి మందుస్తు ప్లాన్ ప్రకారం భర్త సౌరభ్ రాజ్‌పుత్‌కు ఆహారంలో మత్తుమందు కలిపి ఇచ్చింది. ఆ తర్వాత ప్రియుడు సాహిల్ శుక్లాతో కలిసి అతన్ని కత్తితో పొడిచి చంపేశారు. దుర్వాసన రాకుండా ఉండటానికి మృతదేహాన్ని బాత్రూమ్‌లో ముక్కలుగా నరికి, ఒక పెద్ద నీలిరంగు ప్లాస్టిక్ డ్రమ్‌లో కుక్కారు. ఆపై ఇసుక, సిమెంట్ కలిపి డ్రమ్‌లో పోసి సీలు చేశారు.

# రైల్వే ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

## 78 రోజుల బోనస్ ఇవ్వాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయం



రైల్వే ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 78 రోజుల బోనస్ ఇవ్వాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం క్యాబినెట్ సమావేశమైంది. రైల్వే శాఖలోని మొత్తం 11,40,770 మంది ఉద్యోగులకు 78 రోజుల బోనస్ ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించింది. ఇందుకోసం రూ.2009.61 కోట్లను కేంద్రం ఖర్చుపెట్టనుంది. రైల్వే ఉద్యోగులు, సిబ్బంది పనితీరుకు గుర్తింపుగా బోనస్ ఇవ్వాలని నిర్ణయించామని కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రతీ సంవత్సరం దసరా పండగకు ముందు ఉద్యోగులకు బోనస్ ఇచ్చినట్లే ఈసారి కూడా పండుగకు ముందే బోనస్ ఇస్తామని వెల్లడించింది. దీంతో ఉద్యోగులు మరింత మెరుగ్గా పనిచేసేందుకు ఈ బోనస్ ప్రోత్సాహకరంగా ఉంటుందని పేర్కొంది. కాగా.. క్యాబినెట్ నిర్ణయంతో అర్హులైన ప్రతి రైల్వే ఉద్యోగికి గరిష్ఠంగా 78 రోజులకు రూ.17,951 బోనస్‌గా అందనుంది. రైల్వే శాఖలోని ట్రాక్ మెయింటనర్లు, లోకో పైలట్లు, ట్రెయిన్ మేనేజర్లు (గార్డులు), స్టేషన్ మాస్టర్లు, సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు, టెక్నీషియన్ హెల్పర్లు, పాయింట్స్‌మన్, మినిస్టీరియల్ స్టాఫ్, గ్రూప్ సీకి చెందిన ఇతర సిబ్బందికి ఈ బోనస్ చెల్లిస్తారు. కాగా.. 2025–26 సంవత్సరంలో రైల్వేల పనితీరు బాగుందని యూనియన్ క్యాబినెట్ తెలిపింది. ఆ సంవత్సరంలో 1670 మిలియన్ టన్నుల కార్గోను రైల్వే రవాణా చేసిందని, అలాగే 7.41 బిలియన్ ప్రయాణికులు రైళ్లలో ప్రయాణించారని వివరించింది.

# కొడుకు, కోడలిని హతమార్చిన కసాయి

రాజస్థాన్‌లో దారుణం చోటుచేసుకుంది. ఎన్నికల్లో పోటీ చేసే విషయమై తండ్రికి, కొడుక్కి మధ్య జరిగిన వివాదం ఇద్దరి ప్రాణాలను బలిగొంది. స్వయంగా తండ్రే కారుతో ఢీకొట్టి కొడుకు, కోడలిని అత్యంత క్రూరంగా హతమార్చారు. ఈ దారుణ ఘటన చూరు జిల్లాలోని తారానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చూరు జిల్లాలోని చంగోయ్ గ్రామానికి చెందిన రామచంద్ర త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నాడు. అయితే, ఆయన నిర్ణయాన్ని కుమారుడు రవీంద్ర తీవ్రంగా వ్యతిరేకించాడు. ఈ విషయమై తండ్రీకొడుకుల మధ్య కొన్ని రోజులుగా గొడవలు జరుగుతుండేవని స్థానికులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే ఘటన జరిగిన రోజు రాత్రి కూడా ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో మనస్తాపానికి గురైన రవీంద్ర అర్ధరాత్రి సమయంలో ఇల్లు విడిచి సమీపంలోని వేబ్రిడ్జ్ వైపు వెళ్లాడు. అతడిని ఇంటికి తీసుకెళ్లేందుకు భార్య మహీంద్ర వెళ్ళింది. ఇదే సమయంలో రామచంద్ర కూడా అక్కడి చేరుకున్నాడు. తన కారుతో వారిద్దరిని ఢీకొట్టి తొక్కించాడు. ఈ ఘటనలో కొడుకు రవీంద్ర, కోడలు మహీంద్ర అక్కడికక్కడే దుర్మరణం చెందారు. సమాచారం అందుకున్న తారానగర్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితుడు రామచంద్రను అదుపులోకి తీసుకున్నారు. రవీంద్ర మామ ఫిర్యాదు మేరకు నిందితుడిపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఎన్నికల గొడవలతో పాటు గతంలోనూ తండ్రీకొడుకుల మధ్య కుటుంబ కలహాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.



# యాంటీ డ్రగ్ యాక్టివిస్ట్ హంతకుల ఇంటికి నిప్పు

పంజాబ్‌లో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న యాంటీ డ్రగ్ యాక్టివిస్ట్ పర్విందర్ సింగ్ జోటా హత్య దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మత్తు పదార్థాలు విక్రయిస్తున్నారనే సమాచారంతో మాన్సా ప్రాంతంలోని ఓ మెడికల్ షాపు యజమాని అశ్విన్‌ని పర్విందర్ నిలదీశారు. ఈ ఘటనను అతడి ఫేస్‌బుక్‌లో లైవ్ స్ట్రీమింగ్ చేస్తుండగా ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన దుకాణాదారుడు కాల్పులు జరపడంతో పర్విందర్ సింగ్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ దారుణ హత్యతో

## అల్లర్లు చెలరేగకుండా తగిన బలగాలను మోహరింపు

పంజాబ్‌లోని మాన్సా ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికులు, పర్విందర్ సింగ్ హత్యకేసులో నిందితుడైన అశ్విన్ దుకాణానికి ఆగ్రహించిన మద్దతుదారులు నిప్పుపెట్టారు. శాంతిభద్రతలను అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు భారీగా మోహరించారు. ఈ ఉద్రిక్తతల మధ్యే అక్రమ నిర్మాణాలంటూ ఆరోపణలు వస్తున్న నిందితుడి ఇంటిని అధికారులు నేలమట్టం చేశారు. సంఘటన జరిగిన వెంటనే పంజాబ్ నుంచి పరారైన ప్రధాన నిందితుడు అశ్విన్‌ని పోలీసులు గాలించి, రాజస్థాన్‌లోని చూరు ప్రాంతంలో బుధవారం ఉదయం అరెస్టు చేశారు. మాన్సా జిల్లా ఎస్పీ వైభవ్ చౌదరి మాట్లాడుతూ.. అల్లర్లు చెలరేగకుండా తగిన బలగాలను మోహరించామని, అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. మత్తు పదార్థాల విక్రయాలను అడ్డుకోవడానికి ప్రయత్నించిన సామాజిక కార్యకర్త దారుణ హత్యకు గురికావడం పంజాబ్‌లో చర్చనీయాంశమైంది.

# సోదరుడి సహా క్యాన్సర్ బారిన పోప్ లియో!

## పోప్‌తో పాటు ఆయన అన్నకూ క్యాన్సర్ సోకినట్లు నిర్ధారణ



పోప్ లియో క్యాన్సర్ బారిన పడినట్లు నిర్ధారణ అయింది. పోప్‌తో పాటు ఆయన అన్నకూ క్యాన్సర్ సోకినట్లు తేలింది. పోప్ కుడి ఊపిరితిత్తులో ఒక చిన్న కణితిని డాక్టర్లు గుర్తించారు. అడినోకార్సినోమా క్యాన్సర్ బారిన పడినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో ఆయనకు అత్యవసరంగా చికిత్స నిర్వహించారు. ఈనెల 13న రోమ్ నగరంలోని జెమెల్లి ఆసుపత్రిలో డాక్టర్లు ఆయనకు 90 నిమిషాల పాటు సర్జరీ చేశారు. ప్రస్తుతానికి పోప్ కోలుకున్నారని, ఎలాంటి సమస్యలూ లేవని డాక్టర్లు తెలిపారు. అయితే, పోప్ శరీరంలోని మిగతా భాగాలకూ క్యాన్సర్ సోకిందా లేదా అనేది తెలుసుకునేందుకు ఆయనకు మరిన్ని టెస్టులు చేయాల్సి ఉందని డాక్టర్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో వారం పాటు ఆయన ఆసుపత్రిలోనే ఉండే అవకాశం ఉంది. కాగా.. పోప్ అన్న లూయిూ ప్రివోస్ట్ కూడా క్యాన్సర్ బారినపడ్డారు. ఆయనకు మల్టిపుల్ మైలోమా అనే క్యాన్సర్ సోకిందని, ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నారని డాక్టర్లు చెప్పారు. మల్టిపుల్ మైలోమా అంటే ఎముక మూలుగలోని ప్లాస్మా కణాలను దెబ్బతీసే క్యాన్సర్. ఇదిలా ఉండగా.. క్యాన్సర్ చికిత్స చేయించుకున్న పోప్ త్వరగా కోలుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఆయనకు నిర్వహించిన శస్త్రచికిత్స విజయవంతం అయిందని తెలిసి ఆనందంగా ఉందని మోదీ పేర్కొన్నారు. పోప్ ఆయురారోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. దాదాపు 5 శాతం నుంచి 10 శాతం క్యాన్సర్లు రోగి నుంచి వచ్చే హానికారక జన్యు మార్పుల వల్ల సంక్రమిస్తాయని యూఎస్ నేషనల్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌సీఐ) తెలిపింది. మిగతా క్యాన్సర్లు వ్యక్తి జీవితకాలంలో పెంపొందించుకున్న జన్యుపరమైన మార్పులకు సంబంధించినవని ఎన్‌సీఐ పేర్కొంది. "క్యాన్సర్ అనేది జన్యుపరమైన వ్యాధి. కణాలు ఎలా పెరుగుతాయి, ఎలా విభజన చెందుతాయి, ఎలా పనిచేస్తాయనే అంశాలపై డీఎన్‌ఏలో జరిగే మార్పులు ప్రభావం చూపినప్పుడు క్యాన్సర్ రావడానికి అవకాశం ఉంటుంది. అయితే వయసు పైబడడం, వాతావరణ ప్రభావాలు, కణాలు విడిపోయినపుడు జరిగే లోపాలు వంటి వేర్వేరు కారణాల వల్ల ఈ మార్పులు జరుగుతాయి. వంశపారంపర్యంగా వచ్చిన జన్యుపరమైన మార్పులు (జర్మ్‌లైన్ వేరియంట్లు) ఒక వ్యక్తి పుట్టినప్పటి నుంచి ఉంటాయి. అవి తల్లిదండ్రుల నుంచి పిల్లలకు సంక్రమిస్తాయి. జర్మ్‌లైన్ వేరియంట్ల కారణంగా కొన్ని రకాల క్యాన్సర్ల బారినపడే అవకాశం ఉంది. అయితే, జర్మ్‌లైన్ ఉన్నంతమాత్రాన ఒక వ్యక్తికి కచ్చితంగా క్యాన్సర్ వస్తుందని చెప్పలేం" అని ఎన్‌సీఐ వివరించింది.

# లష్కర్ టాప్ కమాండర్ హతం

పాక్‌లో తాజాగా పట్టపగలు జరిగిన ఓ హత్య కలకలం రేపుతోంది. మృతుడు లష్కరే తోయిబా టాప్ కమాండర్ అన్న వార్తలు స్థానిక సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే, ఈ విషయంలో అధికారికంగా ఎలాంటి ప్రకటనా వెలువడలేదు. దాడికి సంబంధించిన వీడియో కూడా ట్రెండింగ్‌లోకి వచ్చింది. మంగళవారం మధ్యాహ్నం ఈ దాడి జరిగినట్టు సమాచారం. ఓ భవనం నుంచి ఆ వ్యక్తి బైక్‌పై బయటకు వస్తుండగా ఈ దాడి జరిగింది. అకస్మాత్తుగా బైకర్‌కు ఎదురుపడ్డ నిందితుడు అతడిపై పదే పదే కాల్పులు జరిపాడు. బైకర్ అతడిని తప్పించుకునే ప్రయత్నంలో బైక్‌పై నుంచి పడిపోయాడు. ఈ క్రమంలో నిందితుడు పలుమార్లు కాల్పులు జరిపాడు. తన వద్ద ఉన్న మరో తుపాకీతో కూడా కాల్పులు జరిపాడు. చివరకు విజయోత్సాహం ప్రదర్శిస్తున్నట్టు చేతులు పైకెత్తాడు. అనంతరం అక్కడి నుంచి పారిపోయాడు. బైకర్ మాత్రం అక్కడే కుప్పకూలిపోయాడు. ఆ బైకర్ లష్కరే తోయిబా టాప్ కమాండర్ ఇమ్రాన్ అన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వెల్లువెత్తాయి. అతడు ఐఎస్ఐ సీక్రెట్ ఏజెంట్ అయి ఉంటాడని కొందరు సందేహం వ్యక్తం చేశారు. ఈ ఘటన ఎక్కడ జరిగిందో కూడా ఇంకా నిర్ధారణ కాలేదు. మృతుడు ఎవరో పాక్ మిలిటరీ అధికారులు ఇప్పటికే గుర్తించినట్టు కూడా తెలుస్తోంది. అయితే, ఈ విషయంపై మాత్రం అధికారికంగా ఎలాంటి ప్రకటనా విడుదల కాలేదు. ఘటనపై విచారణ ప్రారంభమైందా? లేదా? అనే అంశంపై కూడా స్పష్టత లేదు. దీంతో, ఈ ఉదంతంపై పాక్‌లో సస్పెన్స్ నెలకొంది.





# వలసదారులపై ట్రంప్ ఝుళిపించిన కొత్త కొరడా

అమెరికాలో పనిచేస్తున్న వలసదారులకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. వలసదారులకు సంబంధించి ట్రంప్ సర్కారు మరో కీలక నిర్ణయం తీసుకుంది. వర్క్ పర్మిట్‌కు సంబంధించి ఆటోమేటిక్ ఎక్స్‌టెన్షన్‌ను రద్దు చేసింది. గడువు ముగిసిన తర్వాత రెన్యువల్ అప్లికేషన్ పెండింగ్‌లో ఉన్నా.. ఉద్యోగం చేసుకునేందుకు వీలు కల్పించే ఆటోమేటిక్ ఎక్స్‌టెన్షన్‌ను ట్రంప్ ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్‌ఎస్) ఒక ప్రకటన విడుదల చేసింది. బ్లూమ్‌బెర్గ్ లా కథనం ప్రకారం.. గతంలో అర్హులైన వలసదారులు తమ వర్క్ పర్మిట్ రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకున్న తర్వాత, పాత పర్మిట్ గడువు ముగిసినా మరో 540 రోజుల వరకు అమెరికాలో ఉద్యోగం చేసుకునేందుకు అవకాశం ఉండేది. మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ప్రభుత్వ హయాంలో ఈ సదుపాయాన్ని అమల్లోకి తెచ్చారు. అయితే, ట్రంప్ ప్రభుత్వం నిరుడు ఈ సదుపాయంపై తాత్కాలికంగా ఆంక్షలు విధించింది. ఇప్పుడు ఆటోమేటిక్ ఎక్స్‌టెన్షన్‌ను పూర్తిగా రద్దు చేస్తూ డీహెచ్‌ఎస్ కొత్త నిబంధన తీసుకొచ్చింది. అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్న భారతీయ నిపుణులతో పాటు విదేశీ ఉద్యోగులపైనా ఈ నిర్ణయంతో ప్రభావం పడవచ్చు. ముఖ్యంగా హెచ్1బీ వీసా ఉన్నవారి జీవిత భాగస్వాములు, వర్క్ పర్మిట్ ఆధారంగా ఉద్యోగం చేస్తున్నవారు, వర్క్ పర్మిట్ రెన్యువల్ కోసం దరఖాస్తు చేసి, ఆమోదం కోసం ఎదురుచూస్తున్న వలసదారులపై ప్రభావం ఉంటుంది. గతంలో అమెరికా పౌరసత్వం, వలస సేవల విభాగం రెన్యువల్ దరఖాస్తులను ఆలస్యంగా పరిశీలించినా, అర్హులైన వారికి ఆటోమేటిక్ ఎక్స్‌టెన్షన్ ద్వారా ఉద్యోగం కొనసాగించే అవకాశం ఉండేది. ఇప్పుడు ఆ సదుపాయం తొలగిపోవడంతో ఉద్యోగం కోల్పోయే ప్రమాదం ఏర్పడవచ్చు.

# పాలకుడి పాపం... ప్రజలకు శాపం!



## వెంటాడుతున్న నీటి కొరత



పాకిస్థాన్‌లోని పంజాబ్, సింధ్ ప్రాంతాల్లో ఈ రబీ సీజన్‌లో 22 శాతం సాగు నీటి కొరత ఉంటుందని పాకిస్థాన్ ఇండస్ రివర్ సిస్టమ్ అథారిటీ (ఐఆర్‌ఎస్‌ఏ) వెల్లడించింది. దీంతో గోధుమ, బార్లీ, శనగ పంటల సాగులో ఇబ్బందులు తప్పవని హెచ్చరించింది. మరోవైపు పాకిస్థాన్ నీటి కొరతకు భారత్ కారణమంటూ అక్కడి ప్రభుత్వం తరచూ ఆరోపిస్తున్న వేళ.. ఈ కొరతకు కారణం పాకిస్థాన్ సొంత చర్యలేనని ఆ దేశ అధికారిక సంస్థ ఐఆర్‌ఎస్‌ఏ పేర్కొన్నట్టు తెలుస్తోంది. పాకిస్థాన్‌తో ఉన్న సింధు నదీ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసిన విషయం తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడుల నేపథ్యంలో 2025లో ఈ ఒప్పందం రద్దయింది. అప్పటి నుంచి తమ దేశంలో నీటి కొరతను చూపిస్తూ భారత్‌ను పాక్ నిందిస్తోంది. అయితే ఈ నీటి కొరతకు కారణం పాకిస్థానే అని ఐఆర్‌ఎస్‌ఏ వెల్లడించిందని ఆ దేశ పత్రిక కథనం ప్రచురించింది. పలు హైడ్రోప్రాజెక్ట్‌ల నిర్మాణంలో పాకిస్థాన్ జాప్యం చేయడం దీనికి ప్రధాన కారణమని ఆ ప్రభుత్వ సంస్థ చెప్పినట్టు తెలుస్తోంది. అలాగే నదుల్లో ప్రవాహం తగ్గటం, దేశంలో జలశయాలు తక్కువగా ఉండటం లాంటివి ఇతర కారణాలుగా చూపిందని ఆ పత్రిక పేర్కొంది.



# సౌదీలో హిందూ వ్యక్తికి ఊరట.. మరణ శిక్ష రద్దు!

సౌదీలో మరణ శిక్ష పడ్డ శ్రీలంక పౌరుడు అనుజన్ శివరసకు తాజాగా ఊరట దక్కింది. మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో అతడికి విధించిన మరణ శిక్షను సౌదీ సుప్రీంకోర్టు తాజాగా రద్దు చేసింది. హిందువు అయిన శివరస సౌదీలో ఉద్యోగం చేస్తున్నాడు. జూన్ నెలలో నెట్టింట వైరల్ అయిన ఓ వీడియోపై శివరస ఫేస్‌బుక్ వేదికగా చేసిన వ్యాఖ్యలు అతడిని ఊహించని ప్రమాదంలోకి నెట్టాయి. శ్రీలంకలో హిందువుల తీర్థయాత్రలో భక్తుల వెనకాల వెళుతున్న ఓ శునకాన్ని ఓ ముస్లిం యువకుడు కొట్టిన వీడియో అప్పట్లో వైరల్‌గా మారింది. నెట్టింట కలకలానికి దారి తీసింది. ఈ వీడియోపై శివరస కూడా స్పందిస్తూ మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేశాడు. ఆ తరువాత ఆ పోస్టును డిలీట్ చేశాడు. అయితే, ఈ విషయాన్ని శ్రీలంకలోని కొందరు సౌదీలో శివరస ఉద్యోగం చేస్తున్న కంపెనీ నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో, రంగంలోకి దిగిన సౌదీ పోలీసులు ఆ పోస్టు స్క్రీన్ షాట్స్ ఆధారంగా శివరసపై కేసు నమోదు చేశారు. జులై 15న స్థానిక కోర్టు అతడికి మొదటగా ఐదేళ్ల జైలు శిక్ష, 8 లక్షల డాలర్ల జరిమానా విధించింది. ఆ తరువాత అది కాస్తా మరణ శిక్షగా మారింది. ఈ నేపథ్యంలో శ్రీలంక దౌత్య ప్రయత్నాలు ముమ్మరం చేసింది. శ్రీలంకకు చెందిన తమిళ, ముస్లిం ఎంపీలు సౌదీ విదేశాంగ శాఖతో చర్చించారు. యువకుడిని క్షమించాలని అభ్యర్థించారు. ఈ దిశగా బౌద్ధ, హిందూ సంఘాల వారు కూడా వినతులు సమర్పించారు. ఈ ప్రయత్నాలు ఫలించడంతో అక్టోబర్ 13న అక్కడి సుప్రీం కోర్టు శివరసకు విధించిన మరణ శిక్షను రద్దు చేసింది. అయితే, మునుపటి తీర్పు ప్రకారం అతడు ఐదేళ్ల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందా? లేదా? అన్న అంశంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

# శ్రేయస్ అయ్యర్ 'కెరీర్ బెస్ట్' ర్యాంక్

**ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో 4వ స్థానానికి చేరిన అయ్యర్ - అగ్రస్థానాల్లో ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ**

భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఐసీసీ టీ20 అంతర్జాతీయ బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో కెరీర్ బెస్ట్ ర్యాంకు అందుకున్నాడు. వెస్టిండీస్‌తో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లో అదరగొడుతున్న సర్పంచ్ సాబ్.. తాజా ర్యాంకింగ్స్‌లో మూడు స్థానాలు ఎగబాకి 798 పాయింట్లతో నాలుగో స్థానానికి చేరుకున్నాడు. లఖ్‌నవూ వేదికగా జరిగిన తొలి టీ20లో శ్రేయస్ తన కెరీర్‌లోనే తొలి టీ20 అంతర్జాతీయ సెంచరీ సాధించిన విషయం తెలిసిందే.



తాజా టీ20 బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్ల ఆధిపత్యం కొనసాగుతోంది. ఇషాన్ కిషన్ (904 పాయింట్లు) అగ్రస్థానంలో ఉండగా.. అభిషేక్ శర్మ (891 పాయింట్లు) రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. శ్రేయస్‌తో సహా టాప్-4లో ముగ్గురు భారత బ్యాటర్లు చోటు దక్కించుకోవడం విశేషం. పాకిస్థాన్ ఆటగాడు సాహిబ్జాదా ఫర్హాన్ (883 పాయింట్లు) మూడో స్థానంలో ఉన్నాడు. మరోవైపు స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ కూడా తాజాగా ర్యాంకింగ్స్‌లో భారీ పురోగతి సాధించాడు. 731 పాయింట్లతో తొమ్మిదో స్థానంలో కొనసాగుతున్నాడు. వెస్టిండీస్ బ్యాటర్ షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ 13 స్థానాలు మెరుగుపరుచుకుని సంయుక్తంగా 24వ స్థానంలో నిలిచాడు. భారత వికెట్ కీపర్ సంజు శాంసన్ నాలుగు స్థానాలు ఎగబాకి సంయుక్తంగా 27వ ర్యాంకు అందుకున్నాడు.

**బౌలింగ్ విభాగంలో..**

భారత్‌పై చెలరేగిన వెస్టిండీస్ ప్లేయర్ రోస్టన్ చేజ్ టీ20 బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఏకంగా 24 స్థానాలు మెరుగుపరుచుకుని 23వ స్థానానికి చేరుకున్నాడు. ఆల్‌రౌండర్ల జాబితాలోనూ రెండు స్థానాలు ఎగబాకి మూడో ర్యాంకు అందుకున్నాడు. వెస్టిండీస్ సిరీస్‌కు దూరంగా ఉన్న బుమ్రా (637 పాయింట్లు) 11వ స్థానానికి పడిపోయాడు. విండీస్‌పై అంతగా ప్రభావం చూపలేకపోతున్న అక్షర్ పటేల్ (649 పాయింట్లు) తొమ్మిదో స్థానానికి పడిపోయాడు. టాప్ బౌలర్‌గా కొనసాగిన వరుణ్ చక్రవర్తి గాయం కారణంగా జట్టుకు దూరమైన సంగతి తెలిసిందే. ఇప్పుడు 632 పాయింట్లతో ఏకంగా 15వ స్థానానికి పడిపోయాడు.

**టెస్టు ర్యాంకింగ్స్‌లో..**

టెస్టు ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో భారత సీనియర్ ఆటగాడు రవీంద్ర జడేజా తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాడు. 422 పాయింట్లతో అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో ఆస్ట్రేలియా 214 పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియా బ్యాటర్ మాథ్యూ రెన్‌షా తొలి ఇన్నింగ్స్‌లో 190 పరుగులు.. రెండో ఇన్నింగ్స్‌లో 82 పరుగులతో కీలక పాత్ర పోషించాడు. ఈ ప్రదర్శనతో అతడు టెస్టు బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో టాప్-100 వెలుపలి నుంచి సంయుక్తంగా 49వ స్థానానికి చేరుకున్నాడు.

### ప్రిన్స్ విలియమ్‌తో కలిసి

# క్రికెట్ ఆడిన గంగూలీ, రహానే

లండన్: బ్రిటీష్ రాకుమారుడు ప్రిన్స్ విలియమ్‌తో కలిసి భారత మాజీ క్రికెటర్లు సౌరవ్ గంగూలీ, అజింక్య రహానే ఫ్రెండ్లీ టెన్నిస్ బాల్ మ్యాచ్ ఆడారు. ప్రిన్స్ విలియమ్‌కు చెందిన పర్యావరణ సంస్థ ఎర్త్‌షాట్ అవార్డులను ఇవ్వనుంది. దీనికి నిధుల సేకరణలో భాగంగా ఈవెంట్ నిర్వహించారు. వచ్చే నెలలో ముంబైలో ఎర్త్‌షాట్ ప్రైజ్ సెర్మనీ జరగనుంది. ఇటీవల రిటైర్ అయిన రహానేతో పాటు టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ, వెస్టిండీస్ బ్యాటర్ బ్రియన్ లారా, ఇంగ్లండ్ ప్లేయర్లు జో రూట్, హ్యారీ బ్రూక్ కూడా ఈవెంట్‌కు హాజరయ్యారు. ప్రిన్స్ విలియమ్ ఆహ్వానం మేరకు క్రికెటర్లు బకింగ్‌హామ్ ప్యాలెస్ ఆవరణలో మ్యాచ్ ఆడారు. ఎన్నో వేదికల్లో క్రికెట్ మ్యాచ్‌ను వీక్షించానని, కానీ టెన్నిస్ బంతితో క్రికెట్ ఆడడం, అది కూడా బకింగ్‌హామ్ ప్యాలెస్ ముందు ఆడడం ఓ మరువలేని అనుభవం అన్నారు. లింక్డిన్ పోస్టులో ఆయన ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆరవ ఎర్త్‌షాట్ అవార్డులను నవంబరు 17వ తేదీన ముంబైలో ప్రదానం చేయనున్నారు.



### ఆర్చరీ ప్రీమియర్ లీగ్

## 'రాజ్‌పుతానా రాయల్స్' అదరహో



హైదరాబాద్: ఆర్చరీ ప్రీమియర్ లీగ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాజ్‌పుతానా రాయల్స్ అజేయ ప్రదర్శనతో అదరగొట్టింది. మంగళవారం జరిగిన హోరాహోరీ పోరులో ఆ జట్టు 6-0తో చెరో ఆర్చర్స్ జట్టును చిత్తు చేసింది. మహిళల కాంపౌండ్ ప్రపంచ నెం.1 ఇల్లా గిబ్సన్ 60 పాయింట్లకు 60 పాయింట్లు సాధించి రాజ్‌పుతానా గెలుపులో కీలక పాత్ర పోషించింది. తొలి సెట్‌ను 74-73తో గెలుచుకున్న రాజ్‌పుతానా రాయల్స్, రెండో సెట్‌లో 76-75తో పైచేయి సాధించింది. మూడో సెట్‌లో చెరో ఆర్చర్స్ గట్టి పోటీ ఇవ్వగా ఒక దశలో రెండు జట్లు 58-58తో సమంగా నిలిచాయి. అయితే చివరికి 77-75తో సెట్‌ను,మ్యాచ్‌ను రాజ్‌పుతానా సొంతం చేసుకుంది. మరో మ్యాచ్‌లో మైటీ మరాఠాస్ 6-2తో పృథ్వీరాజ్ యోధాస్ జట్టును ఓడించింది. ఇందులో తొలి, రెండు, నాలుగో సెట్లను మరాఠాస్ కైవసం చేసుకోగా... యోధాస్ కేవలం మూడో సెట్‌ను మాత్రమే దక్కించుకుంది. ఇంకో మ్యాచ్‌లో కాకతీయ నైట్స్ 6-0తో చోళ చీఫ్స్‌పై ఘన విజయం సాధించింది.

### పారా ఆసియా క్రీడలు

# 166 మంది అథ్లెట్లతో భారత బృందం

న్యూఢిల్లీ: జపాన్ వేదికగా ఈ నెల 18న ప్రారంభమయ్యే పారా ఆసియా క్రీడల్లో పాల్గొనేందుకు 166 మంది అథ్లెట్లతో కూడిన భారత బృందాన్ని పంపించేందుకు కేంద్ర క్రీడా శాఖ ఆమోదం తెలిపింది. ఇందులో 111 మంది పురుషులు, 55 మంది మహిళలు ఉన్నారు. మొత్తం 10 క్రీడాంశాల్లో వీరు పోటీపడనున్నారు.



ఈ జట్టులో శీతల్ దేవి (ఆర్చరీ), అవని లేఖరా (షూటింగ్), ప్రమోద్ భగత్ (బ్యాడ్మింటన్) లాంటి ప్రముఖ స్టార్ అథ్లెట్లు బరిలో నిలవనున్నారు. అథ్లెట్లతో పాటు జట్టు అధికారులు, సహాయ సిబ్బంది 94 మందితో కలుపుకుని మొత్తం 275 మందితో కూడిన భారత బృందం జపాన్ పయనమైంది. వివాదాస్పద పారా షూటింగ్ కోచ్ జైప్రకాష్ నౌటియాల్‌ను ఈ బృందం నుంచి తప్పించారు. ఆయన నిబంధనలు పాటించట్లేదని, పైగా లంచాలు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలతో షూటర్లు సాయి ప్రధాన కేంద్రం వద్ద ఆందోళన చేపట్టడంతో పాటు క్రీడా మంత్రి మన్సుఖ్ మాండవీయకు వినతిపత్రం అందజేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో జై ప్రకాష్ స్థానంలో జాతీయ కోచ్ జీవన్‌రాయ్ ఎంపికయ్యాడు. భారత సైక్లింగ్ సమాఖ్య, పారా క్రీడా కమిటీ ఏడుగురిని ప్రతిపాదించగా... ప్రమాణాలు అందుకోలేదనే కారణంతో క్రీడా శాఖ అర్షద్ షేక్ అనే ఒక్కరికే ఆమోదం తెలిపి మిగిలిన వారిని తొలగించింది. సైక్లిస్టులు నిరసన తెలిపినా మంత్రిత్వ శాఖ నిర్ణయంలో ఎలాంటి మార్పు చేయలేదు. గతంలో జరిగిన 2022 పారా ఆసియా క్రీడల్లో భారత్ మొత్తం 108 పతకాలు (27 స్వర్ణాలు, 32 రజతాలు, 49 కాంస్యాలు) సాధించగా ఈసారి మరింత మెరుగైన ప్రదర్శన కనబరచాలని లక్ష్యంగా పెట్టుకుంది.

### పర్మిషన్ లేకుండానే టోర్నీలో పేరు

# నిర్వాహకులపై శిఖర్ ధావన్ ఫైర్



వరల్డ్ టీ20 కాంటినెంట్ కప్‌లో తన పేరును అనధికారంగా వాడుకోవడంపై భారత మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. తన అనుమతి లేకుండా ఆటగాళ్ల జాబితాలో తన పేరును చేర్చడంపై తీవ్రంగా స్పందించాడు. టోర్నీ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించాడు. ఈ మేరకు ధావన్ సోషల్ మీడియా వేదికగా స్పందించాడు. 'వరల్డ్ టీ20 కాంటినెంట్ కప్‌లో పాల్గొనే ఆటగాళ్ల జాబితాలో నా పేరు కూడా ఉన్నట్లు గుర్తించా. నాకు తెలియకుండా, నా అనుమతే తీసుకోకుండా టోర్నీ నిర్వాహకులు ఈ పని చేశారు. దీనిపై మా లీగల్ టీమ్ చర్యలు తీసుకుంటుంది. అధికారికంగా ధ్రువీకరించని ప్రకటనలను ప్రచారం చేయొద్దని మీడియా, అభిమానులను కోరుతున్నా' అని ధావన్ పేర్కొన్నాడు.

ఈ టోర్నీలో ఆసియా వారియర్స్ తరపున ధావన్ ఆడనున్నట్లు ప్రచారం జరిగింది. ఈ జట్టులో పలువురు పాకిస్థాన్ క్రికెటర్లు కూడా ఉన్నారు. అయితే ఈ టోర్నీతో తనకు ఎలాంటి సంబంధం లేదని ధావన్ స్పష్టం చేశాడు. అతడితో పాటు భారత మాజీ క్రికెటర్లు రాహుల్ శర్మ, గుర్‌కీరత్ సింగ్ మాన్, అభిమన్యు మిథున్ పేర్లను కూడా ఆసియా వారియర్స్ జట్టులో చేర్చారు. ఇప్పుడు ధావన్ పోస్టుతో దీనిపై నిర్వాహకులు మరో ప్రకటన చేశారు. షెడ్యూల్ సమస్యలు, కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఈ టోర్నీలో ధావన్ ఆడట్లేదని పేర్కొన్నారు.

# ఢిల్లీ క్యాపిటల్స్ కోచ్‌గా యువరాజ్ సింగ్



న్యూఢిల్లీ: టీమిండియా మాజీ డాషింగ్ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో కీలక బాధ్యతలకు సిద్ధమయ్యాడు. ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ) జట్టుకు సహాయ కోచ్‌గా, బ్యాటింగ్ కోచ్‌గా ఆయన నియమితులయ్యారు. యువీ భారత్ తరపున కెరీర్‌లో 304 వన్డేలు, 40 టెస్టులు, 58 టీ20 మ్యాచ్‌లకు ప్రాతినిధ్యం వహించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా యువరాజ్ మాట్లాడుతూ... "నా క్రికెట్ కెరీర్‌లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉంది. ఢిల్లీ ఫ్రాంచైజీతో నాకు పాత అనుబంధం ఉంది. ఈ జట్టు యాజమాన్యం నాకు సుపరిచితం. ఇదొక మంచి అవకాశం" అని పేర్కొన్నాడు. గతంలో 2015 ఐపీఎల్ సీజన్‌లో యువీ ఢిల్లీ (అప్పటి ఢిల్లీ డేర్‌డెవిల్స్) జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఆ సమయంలో ఆ ఫ్రాంచైజీ అతడిని రికార్డు స్థాయిలో రూ.16 కోట్లకు కొనుగోలు చేసింది. కాగా 2027 ఐపీఎల్ సీజన్‌కు సంబంధించి భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ఇప్పటికే ఢిల్లీ క్యాపిటల్స్ ప్రధాన కోచ్‌గా నియమితుడైన విషయం విదితమే. ఇప్పుడు గంగూలీ, యువరాజ్ కలయిక ఢిల్లీ జట్టుకు అదనపు బలాన్ని ఇవ్వనుంది.

# చైతన్య రథం సినిమా

గురువారం 15 అక్టోబరు 2026 X

## 'రణబాలి'.. పాఠ్యపుస్తకాలు చెప్పని నిజాలను చూపే చిత్రం: అన్నామలై




విజయ్ దేవరకొండ కథా నాయకుడిగా రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కిన పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి'. రుక్మిణి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. దసరా కానుకగా అక్టోబరు 16న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. సుమారు 200 ఏళ్ల క్రితం దక్షిణాదిలో సంభవించిన తీవ్ర కరువు, ఆ సమయంలో బ్రిటీషర్ల దాష్టీకాలు, వారు తొక్కిపెట్టిన చారిత్రక అంశాలను కళ్లకు కట్టేలా ఈ చిత్రాన్ని రూపొందించినట్లు చిత్ర బృందం తెలిపింది. సినిమా విడుదల నేపథ్యంలో బ్రిటీషర్లు దాచిపెట్టిన భారత చరిత్రకు సంబంధించిన పలు అంశాలపై మాజీ ఐపీఎస్ అధికారి, రాజకీయ నాయకుడు కె.అన్నామలై, ప్రముఖ న్యాయవాది జె.సాయిదీపక్‌లతో విజయ్ దేవరకొండ, దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ ప్రత్యేకంగా సంభాషించారు. దీనికి సంబంధించిన వీడియోను మైత్రీ మూవీ మేకర్స్ ఇటీవల విడుదల చేసింది. ఈ సంభాషణలో అన్నామలై మాట్లాడుతూ: "చరిత్రలోని ఎన్నో యథార్థ విషయాలను బ్రిటీషర్లు తొక్కిపెట్టారు. అన్ని వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుని వాస్తవాలను దాచేశారు. అందుకే మనం పాఠశాలల్లో చదువుకునే పాఠ్యపుస్తకాల్లోనూ ఆ నిజాల ప్రస్తావన కనిపించదు. ఫలితంగా బ్రిటీషర్ల అసలు ఉద్దేశాన్ని గ్రహించకుండా, వారు దేశానికి ఎంతో మంచి చేశారని కీర్తించే పరిస్థితి వచ్చింది. పాఠ్యపుస్తకాలు చెప్పని అటువంటి వాస్తవాలను వెలికితీసి ప్రజల ముందుకు తెచ్చేందుకు 'రణబాలి' సినిమా ప్రయత్నిస్తోంది. ఈ ప్రయత్నం అభినందనీయం" అని పేర్కొన్నారు.



## రాష్ట్రపతి భవన్‌లో 'రామాయణ' స్పెషల్ స్క్రీనింగ్

బాలీవుడ్ దర్శకుడు నితీశ్ తివారీ తెరకెక్కిస్తున్న ప్రతిష్ఠాత్మక పౌరాణిక దృశ్య కావ్యం 'రామాయణ: పార్ట్ 1' నవంబరు 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సినిమా విడుదల రోజే ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాజకీయ ప్రముఖుల కోసం ఒక ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ వేడుకకు రణ్‌బీర్ కపూర్, యశ్, సాయి పల్లవి, దర్శకుడు నితీశ్ తివారీ హాజరయ్యే అవకాశం ఉంది. అలాగే ముంబైలోని NMACCలో, ఢిల్లీలో రెండు గ్రాండ్ ప్రీమియర్లను ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. రణ్‌బీర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా, యశ్ రావణుడిగా నటిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి.

## 'జార్జ్ క్రిష్' సెట్స్‌లో పూరి జగన్నాథ్

### శ్రీను వైట్లకు అదిరిపోయే సర్ప్రైజ్



టాలీవుడ్‌లో డైరెక్టర్ శ్రీను వైట్ల, హీరో శర్వానంద్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'జార్జ్ క్రిష్'. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా సెట్స్‌కు ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్ విచ్చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. శ్రీను వైట్లతో ఉన్న ఎన్నో సంవత్సరాల స్నేహంతో పూరి జగన్నాథ్ స్వయంగా షూటింగ్ స్పాట్‌కు వెళ్లారు.

ఈ అరుదైన కలయిక పట్ల శ్రీను వైట్ల ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. చాలా కాలం తర్వాత తన మంచి స్నేహితుడు పూరి జగన్నాథ్ సెట్స్‌కు రావడం చాలా సంతోషాన్నిచ్చిందని ఆయన సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. మరోవైపు, ఈ అనుభూతిని 'పూరి కనెక్ట్స్' అధికారిక పేజీ ద్వారా పంచుకున్న పూరి జగన్నాథ్.. 'జార్జ్ క్రిష్' చిత్ర యూనిట్‌కు, శ్రీను వైట్లకు అభినందనలు తెలిపారు. "ఎప్పటికీ నా బెస్ట్ ఫ్రెండే భయ్యా.. ఈ సినిమాతో నువ్వు బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టాలి" అంటూ ఆయన రాసుకొచ్చిన ట్వీట్ ప్రస్తుతం టాలీవుడ్‌లో వైరల్‌గా మారింది. ఇండస్ట్రీకి చెందిన ఇద్దరు ప్రముఖ దర్శకులు ఇలా కలుసుకుని ఒకరికొకరు సపోర్ట్ చేసుకోవడంపై సినీ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## శివాజీ 'ఎం3' ఫస్ట్ లుక్



నటుడు శివాజీ ప్రధానపాత్రధారిగా బాలాజీ వీఆర్ దర్శకత్వంలో 'ఎం3' వర్కింగ్ టైటిల్‌తో ఓ సినిమా తెరకెక్కుతోంది. ఎస్.టి.బి.ఎల్ సినిమాస్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. రవికృష్ణ, భరణ్, ఖుష్బూ, కాసిరెడ్డి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తి చేసుకున్న నేపథ్యంలో చిత్ర బృందం శివాజీ ఫస్ట్‌లుక్‌ను విడుదలచేసింది. ఇందులో ఆయన పంచెకట్టులో సీరియస్ లుక్‌లో ఆసక్తికరంగా కనిపించారు. "ఇది మంచి యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. సందేశంతోపాటు ఆద్యంతం నవ్విచేలా ఉంటుంది. దీన్ని డిసెంబరులో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం" అని చిత్ర వర్గాలు వెల్లడించాయి.

## సుమో దిది... జీ5లో ప్రసారం




మహిళల విజయాలకు సంబంధించి సమాజం నిర్దేశించుకున్న మూస పద్ధతులను ప్రశ్నిస్తూ పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగే ఒక అద్భుతమైన స్ఫూర్తిదాయక కథాంశంతో 'సుమో దిది' సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రముఖ ఓటీటీ వేదిక జీ5 గ్లోబల్ ఈ చిత్ర అధికారిక ట్రైలర్‌ను తాజాగా విడుదల చేసింది. భారతదేశ మొట్టమొదటి ప్రొఫెషనల్ మహిళా సుమో రెజ్లర్ అయిన హేతల్ దవె అసాధారణ నిజ జీవిత స్ఫూర్తితో ఈ సినిమాను తెరకెక్కించారు. జియో స్టూడియోస్, ఫ్రెష్ లైమ్ ఫిల్మ్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించగా, జయంత్ రోహత్గి దర్శకత్వం వహించారు. శ్రీయమ్ భగ్నవాణి టైటిల్ పాత్రలో నటించగా, చైతన్య శర్మ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 23 నుంచి కేవలం జీ5లో ప్రసారం కానుంది.




## 90ల నాటి జ్ఞాపకాలతో 'స్ట్రీట్ ఫైటర్'

ప్రముఖ నిర్మాణ సంస్థలు పారామౌంట్ పిక్చర్స్, లెజెండరీ ఎంటర్‌టైన్‌మెంట్ రూపొందించిన యాక్షన్ చిత్రం 'స్ట్రీట్ ఫైటర్' విడుదలకు సిద్ధమైంది. ఈమూవీ ఈనెల 16న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో టీసీఎల్ చైనీస్ థియేటర్‌లో ఈసినిమా ప్రీమియర్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నటులు నోహ్ సెంటినియో, ఆండ్రూ కోజి, జాసన్ మోమోవా, 50 సెంట్, రోమన్ రీన్స్‌తో పాటు భారతీయ యాక్షన్ హీరో విద్యుత్ జమాల్, ఇతర చిత్ర బృందం పాల్గొన్నారు. ఈ సినిమా తొలి స్పందనలు కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచుతున్నాయి. అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలు, హాస్యం, 90ల నాటి జ్ఞాపకాలను గుర్తుచేసే సన్నివేశాలు, ప్రముఖ వీడియో గేమ్‌కు దగ్గరగా కథను తెరకెక్కించిన విధానం విమర్శకులను ఆకట్టుకుంటున్నాయి.